ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు

శనివారం 10 మే 2025



గిలకలదిండి సముద్రతీరంలో ఎస్పీ గంగాధరరావు తనిఖీలు





జవాన్ మురళీ నాయక్ ప్రాణత్యాగాన్ని స్మరిస్తూ బందర్‌రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ



శుక్రవారం రాత్రి విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేసి బలగాలకు సూచనలిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు



దుర్గగుడిలో తనిఖీలు



అలర్ట్

జిల్లాల్లో భద్రత పెంపు

'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా దేశ సరిహద్దుల్లో యుద్ధ పరిణామాల నేపథ్యంలో శుక్రవారం జిల్లాలో యంత్రాంగం అప్రమత్తమైంది. నగరంలో నిఘాను కట్టుదిట్టం చేసింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ప్రధాన బస్టాండ్లు, విజయవాడ, గుడివాడ రైల్వేస్టేషన్ సహా రద్దీ ప్రాంతాలను పోలీసులు జల్లెడ పట్టారు. గిలకలదిండి సముద్రతీర ప్రాంతాన్ని కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు పరిశీలించారు. గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో మూడంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. సీఐఎస్ఎఫ్, ఎస్పీఎఫ్, స్థానిక పోలీసులు ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. ఇంద్రకీలాద్రిపై పోలీసుల నిఘా కొనసాగుతోంది. మెటల్ డిటెక్టర్ల ద్వారా ప్రతి ఒక్కరి కదలికలను పరిశీలిస్తున్నారు. కొండపల్లిలోని హెచ్‌పీసీఎల్, ఐవోసీఎల్, బీపీసీఎల్, గెయిల్ వంటి ఆయిల్ రిఫైనరీ కంపెనీలు, ఇబ్రహీంపట్నంలోని ఎన్టీటీపీఎస్ వద్ద బందోబస్తు పెంచారు. కాగా, భారత సైన్యం వీరోచిత పోరాటాలను, జవాన్ మురళీనాయక్ ప్రాణత్యాగాన్ని స్మరిస్తూ రెండు జిల్లాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు.

- వివరాలు 6లో

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అప్రమత్తం

- నగరాన్ని జల్లెడ పట్టిన పోలీసులు
- ప్రధాన రైల్వేస్టేషన్లు, బస్టాండ్లపై నిఘా
- గన్నవరం ఎయిర్‌పోర్టులో మూడంచెల భద్రత
- ఇంద్రకీలాద్రిపై కొనసాగుతున్న తనిఖీలు
- ఎన్టీటీపీఎస్ వద్ద బందోబస్తు కట్టుదిట్టం
- గిలకలదిండి తీరంలో పోలీసుల పరిశీలన
- భారత సైన్యానికి మద్దతుగా ర్యాలీలు



గన్నవరం ఎయిర్‌పోర్టులో భద్రతా బలగాల తనిఖీలు



రైల్వేస్టేషన్‌లో డాగ్ స్క్వాడ్

నగరంలో నిరంతర నిఘా

6లో

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్: గుడివాడ

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/W 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేదీ.16-06-2025న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వ్ ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & విధం	ఆస్తి వివరాలు (శ్రీ నరేంద్ర బాబు దగ్గుమాటి & దగ్గుమాటి లక్ష్మీ గార్లకు చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. నరేంద్ర బాబు దగ్గుమాటి, తండ్రి : రాజశేఖరరావు, Occ : ఫిష్ ట్యాంక్స్, నివాసం : ఇ.నెం. 62-1-13, ఫ్లాట్ నెం.201, వెంకట్ హైట్స్, ఆశ్రమం రోడ్డు, పటమటలంక, రామాలయం దగ్గర, విజయవాడ, కృష్ణాజిల్లా - 520010. 2. లక్ష్మీ దగ్గుమాటి, తండ్రి : డి. నరేంద్రబాబు, నివాసం : ఇ.నెం. 62-1-13, ఫ్లాట్ నెం.201, వెంకట్ హైట్స్, ఆశ్రమం రోడ్డు, పటమటలంక, రామాలయం దగ్గర, విజయవాడ, కృష్ణాజిల్లా - 520010. 3. డి. రాజేశ్వరి, తండ్రి : డి. నరేంద్రబాబు, నివాసం : ఇ.నెం. 62-1-13, ఫ్లాట్ నెం.201, వెంకట్ హైట్స్, ఆశ్రమం రోడ్డు, పటమటలంక, రామాలయం దగ్గర, విజయవాడ, కృష్ణాజిల్లా - 520010. 4. డి. మహేష్, తండ్రి : డి. నరేంద్రబాబు, నివాసం : ఇ.నెం. 62-1-13, ఫ్లాట్ నెం.201, వెంకట్ హైట్స్, ఆశ్రమం రోడ్డు, పటమటలంక, రామాలయం దగ్గర, విజయవాడ, కృష్ణాజిల్లా - 520010. 5. యలమంచిలి సురేష్, తండ్రి: వై. కృష్ణారావు, నివాసం : ఫ్లాట్ నెం.107, సాయి స్వాతి క్లాసిక్, ఆదర్శ్ నగర్, చిలకానగర్ రోడ్డు దగ్గర, గులాం అలీగూడ, ఉప్పల్, రంగారెడ్డి జిల్లా - 500039.	చెల్లించాల్సిన మొత్తం రూ.1,55,12,844/- (అక్షరాల ఒక కోటి యాభై ఐదు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) (06.05.2022 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. GUDVDTF1906060001 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు డిమాండ్ నోటీసు తేది : 06-05-2022	15-06-2024 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది : 10.12.2024	షెడ్యూలు-ఎ : కృష్ణాజిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కంకిపాడు సబ్ డిస్ట్రిక్ట్, కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామ పంచాయితీ ఏరియా, కంకిపాడు గ్రామం, ఆర్.ఎస్.నెం.75/18 లోని ఎ.0.56 సెంట్లు పూరా మరియు ఆర్.ఎస్.నెం.82/1సి లోని ఎ.0.44 సెంట్లు, మొత్తం ఎ.1.00 సెంట్లు విస్తీర్ణం, దీనిలో ఎ.0.03 సెంట్లు రోడ్డు కొరకు మినహాయించిన తరువాత, మిగిలిన విస్తీర్ణం 4694.80 చ॥గ॥లు లేదా 3925.32 చ॥మీ॥ల ఇంటి స్థలం అందు నిర్మించిన "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్. హద్దులు : తూర్పు : బాయన వెంకట సాంబశివరావు మొ॥ వారి భూమి, దక్షిణం : సర్నాల కమల కుమారి మరియు బాయన వెంకట సాంబశివరావు గార్ల భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం : పంట బోదె. ఈ హద్దులలోని విస్తీర్ణం 4694.80 చ॥గ॥లు లేదా 3925.32 చ॥మీ॥ల ఇంటి స్థలం అందు నిర్మించిన "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్, దీనిలో షెడ్యూలు-బి : ఐటమ్ నెం.1 : పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.112. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.112. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4229/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి దగ్గుమాటి లక్ష్మీ గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/ NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, ముంబయి (MH). ఖాతా నెం: 230010200005265, IFSC కోడ్ : UTIB0000230	16 జూన్, 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	డి. శ్రీనివాసరావు, 9959516668. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 12-06-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఐటమ్ నెం.2 : పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.114. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.114. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4231/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి దగ్గుమాటి లక్ష్మీ గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)

ఐటమ్ నెం.3 : పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.120. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : కామన్ కారిడార్. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.120. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4226/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి దగ్గుమాటి లక్ష్మీ గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)

ఐటమ్ నెం.4: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.201. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.201. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4230/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి దగ్గుమాటి లక్ష్మీ గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)

ఐటమ్ నెం.5: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.213. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.213. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4953/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి దగ్గుమాటి లక్ష్మీ గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)

ఐటమ్ నెం.6: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.304. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.304. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4228/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి దగ్గుమాటి లక్ష్మీ గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)

ఐటమ్ నెం.7: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.306. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.306. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4955/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ దగ్గుమాటి నరేంద్ర బాబు గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)

ఐటమ్ నెం.8: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి 4694.80 చ॥గ॥ల మొత్తంలో 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణవి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.307. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని సదరు "వైష్ణవి ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 756 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 167 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు 100 అ॥ల డ్రైవ్ ఏరియా, అన్నీ ఉమ్మడి మరియు ఈజిమెంట్ హక్కులు, అన్నీ సదుపాయాలు మొ॥ వాటితో సహా గల ఫ్లాట్ నెం.307. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.4954/2015, కంకిపాడు ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ దగ్గుమాటి నరేంద్ర బాబు గారికి చెందినది). ఆస్తి రిజర్వు ధర మొత్తం : రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షలు మాత్రమే), ఇఎండి మొత్తం : రూ.1,80,000/- (అక్షరాల ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే)

మొత్తం రిజర్వు ధర (ఐటమ్ నెం.1 నుండి ఐటమ్ నెం.8 వరకు) : రూ.1,44,00,000/-, ఇఎండి మొత్తం : రూ.14,40,000/-, బిడ్ పెంపుదల : రూ.10,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 14-06-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6), రూల్ 9(1) క్రింద 30/15 రోజుల చట్టబద్ధ ప్రకటన

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.16-06-2025లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం.: 7128695102, వివేక్ అరోరా, మొబైల్ నెం.9988001555 VIVEK ARORA <vivek.arora@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ డి. శ్రీనివాసరావు, మొబైల్ నెం.9959516668 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : మచిలీపట్నం, తేది : 09-05-2025

అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అమ్మో.. అనధికార లే అవుట్లు!

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 68 వరకు గుర్తింపు

అధికారికంగా ప్రకటించిన సీఆర్‌డీఏ అధికారులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : సుప్రీంకోర్టు ఆదేశాలున్నా రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) పరిధిలోని ఉమ్మడి కృష్ణా జిల్లాలో అక్రమ లే అవుట్లు వెలుస్తున్నాయి. సీఆర్‌డీఏ విడుదల చేసిన ఈ జాబితాలో ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి 68 అనధికార లే అవుట్లు ఉన్నాయి. ఇవి సీఆర్‌డీఏ అధికారులు గుర్తించినవే కాగా, గుర్తించనివి 200కు పైగానే ఉంటాయని తెలుస్తోంది. నాన్ లే అవుట్లను క్రమబద్ధీకరించేది లేదని సుప్రీం స్పష్టంగా తీర్పునిచ్చినా రాజధాని ప్రాంత పరిధిలో ఇవి పుట్టుకొస్తూనే ఉన్నాయి. సుప్రీం మార్గదర్శకాలపై అవగాహన లేనివారు భవిష్యత్తులో ఎల్‌పీఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవచ్చనే ఆలోచనతో వీటిని కొంటున్నారు. గ్రేటర్ విజయవాడ విలీన ప్రతిపాదిత ప్రాంతాల్లోనే ఇవి ఎక్కువగా ఉన్నాయని సమాచారం. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు ముందు ఇలా నాన్ లే అవుట్లలో ప్లాట్లను కొన్నవారు తర్వాత క్రమంలో ఎల్‌ఆర్‌ఎస్ వంటి స్కీమ్‌లు వచ్చినపుడు అపరాధ రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకునేవారు. కానీ, ఇప్పుడలా లేదు. నాన్ లే అవుట్లను క్రమబద్ధీకరించే వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టంగా తెలిపింది. తక్కువ ధరకు వస్తాయన్న ఉద్దేశంతో ఆశపడి పెద్ద ఎత్తున వీటిని కొంటున్నారు. లే అవుట్లు వేసేవారు కూడా సీఆర్‌డీఏ లే అవుట్ అంటూ అబద్ధపు ప్రకటనలు చేస్తూ కొనుగోలుదారులను మభ్యపెడుతున్నారు. సీఆర్‌డీఏ పరిధిలోని నూజివీడు జోన్‌లో 29 అక్రమ లే అవుట్లను సీఆర్‌డీఏ గుర్తించగా, మైలవరం, నందిగామలో భారీగా అక్రమ లే అవుట్లు వెలుస్తున్నాయి. అలాగే, గన్నవరం జోన్ పరిధిలోకి వచ్చే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల పరిధిలో 16 అక్రమ లే అవుట్లు ఉన్నాయి.

దుర్గగుడి ఈవోగా శీనా నాయక్ బాధ్యతల స్వీకారం



6లో

దుర్గగుడిలో వివిధ విభాగాల పరిశీలన

భూ సేకరణ ప్రక్రియ వేగవంతం

అమరావతి రైల్వేలైను నిర్మాణానికి ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లాల్లో భూముల సర్వే, పెగ్ మార్కింగ్ పూర్తి

- భూములిచ్చేందుకు దాదాపు రైతులందరూ అంగీకారం
- తుది నోటిఫికేషన్ విడుదలకు అధికారుల కసరత్తు

6లో

నేడు కోల్డ్ స్టోరేజి బాధితులకు చెల్లింపులు

- అంతుబట్టని యాజమాన్య వైఖరి
- రైతులకు అందని సమాచారం
- మౌనముద్రలో అధికారులు

6లో

- ధర నిర్ణయించాలని కొత్తగా మార్కెటింగ్ ఏడీకి లేఖ

ల్యాండ్ పూలింగ్‌తో రైతులకే మేలు

- త్వరలో విధివిధానాలు వెల్లడిస్తాం: ఆర్డీవో చైతన్య
- కేతనకొండ, కాచవరం గ్రామాల్లో గ్రామసభలు
- స్పష్టమైన హామీ ఇచ్చే వరకు భూమిలిచ్చేది లేదు: రైతులు

6

గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుల పరిష్కారం

6లో

2025-26 అడ్మిషన్లు జరుగుచున్నవి

ప్రభాస్ కాలేజెస్

కేదారేశ్వరపేట, విజయవాడ -3.

Inter, Degree, PG & B.Ed.,

తక్కువ ఫీజు కార్పొరేట్ విద్య

Ph : 7670941483, 0866 - 2537879.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంభకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in

ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1)మెసర్స్ సత్య అసోసియేట్స్, డి.నం. 10-1-65, మొదటి అంతస్తు జి2, ఆర్టీసి స్టాఫ్ క్వార్టర్స్ ఎదురుగా, పిపి రోడ్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534134. నం.2) శ్రీ ఫులగం శ్రీనివాస్ రెడ్డి, తండ్రి ఫులగం వెంకట సత్యనారాయణ రెడ్డి, 12-27-27 ఐకియా నగర్, ఎ/7, రిలయన్స్ బంక్ సమీపాన, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211. నం.3) శ్రీమతి ఫులగం కళ్యాణి, భర్త ఫులగం శ్రీనివాస్ రెడ్డి, 12-27-27 ఐకియా నగర్, ఎ/7, రిలయన్స్ బంక్ సమీపాన, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211. నం.4) శ్రీ ఫులగం వెంకట సత్యనారాయణ రెడ్డి తండ్రి ఫులగం వీర్‌రెడ్డి, 6-26 శివాలయం వీధి, పేకేరు, ఇరగవరం మండలం,పశ్చిమగోదావరి జిల్లా-534320. నం.5) శ్రీమతి ఫులగం మంగారత్నం, భర్త ఫులగం వెంకట సత్యనారాయణ రెడ్డి, 6-26 శివాలయం వీధి, పేకేరు, ఇరగవరం మండలం,పశ్చిమగోదావరి జిల్లా-534320 వారి నుండి 07.05.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 06.05.2025 నాటికి రూ.5,13,57,078/- (రూపాయలు ఐదు కోట్ల పదమూడు లక్షల యాభై ఏడు వేల డెబ్బై ఎనిమిది మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్ - ఎ :(శ్రీ ఫులగం శ్రీనివాస్ రెడ్డి, తండ్రి ఫులగం వెంకట సత్యనారాయణ రెడ్డి కి చెందిన ఆస్తి)

కృష్ణా జిల్లా, ముదినేపల్లి మండలం, కొర్రగుంటపాలెం గ్రామం, స్థలం 290.4+671=961.40చ.గలు మొత్తం విస్తీర్ణం లోని డి.నం. 3-36 సమీపాన, ఆర్ఎస్ నం.219/6 సమీపాన గల ఆస్తి యావత్తు. క్రింది సరిహద్దులతో: 1వ ఐటం: డాక్యుమెంట్ నం.2806/2018: తూర్పు: ఈ సర్వే నం.లో ఎక్సిక్యూటంట్ మిగిలిన భూమి, పశ్చిమం: బండి కొండ యొక్క భూమి, ఉత్తరం: సాగిరాజు రామరాజు స్థలం, దక్షిణం: శీలం శ్రీనివాసరావు స్థలం. పై సరిహద్దులతో విస్తీర్ణం 290.4చ.గ.ల స్థలం మరియు అన్ని అనుభోగాలతో స్థలం తదితరాలు. 2వ ఐటం డాక్యుమెంట్ నం.2805/2018: తూర్పు: సాగిరాజు వెంకటసత్యనారాయణ రాజు ఆస్తి, పశ్చిమం: బండి కొండ ఆస్తి, ఉత్తరం: రోడ్ (ఎన్‌హెచ్ 214 భీమవరం-విజయవాడ), దక్షిణం: సాగిరాజు రామ రాజు స్థలం. పై సరిహద్దులతో విస్తీర్ణం 671చ.గ.ల స్థలం మరియు అన్ని అనుభోగాలతో ఆర్‌సిసి బిల్డింగ్ స్థలం.పై సరిహద్దులతో విస్తీర్ణం 290.4+671=961.4చ.గ.ల స్థలం మరియు అన్ని అనుభోగాలతో ఆర్‌సిసి బిల్డింగ్ స్థలం.

రిజర్వు ధర: రూ. 50,00,000/-

(రూపాయలు యాభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
29-05-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం. 11/218, మొదటి అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణా-521301 టెలిఫోన్‌నం.08674-243571, సెల్ నం.9394212125

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం. 11/218, మొదటి అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణా-521301 వారి నుండి టెండరు ఫారాలను పొంద వచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్‌నం.08674-243571, సెల్ నం.9394212125లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.02.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంభకోణం, తేది : 08-05-2025

అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com


గన్నవరం విమానాశ్రయంలో వాహనాల తనిఖీ..


విజయవాడ రైల్వేస్టేషన్‌లో డాగ్, బాంబ్‌స్క్వాడ్‌ల తనిఖీలు


ఇంద్రకీలాద్రిపై భక్తుల బ్యాగులు పరిశీలిస్తున్న పోలీసులు


పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో..

నగరంలో నిరంతర నిఘా!

- రైల్వేస్టేషన్, పీఎన్‌బీఎస్‌లకు భద్రత పెంపు
- సిబ్బందికి సెలవులు రద్దు
- రైల్వేస్టేషన్‌లో పెరిగిన బేస్ క్యాంపులు
- తనిఖీలతో జల్లెడ పడుతున్న పోలీసులు

దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తత వాతావరణం నేపథ్యంలో విజయవాడ నగరంలో నిఘాను కట్టుదిట్టం చేశారు. ప్రజలు, ప్రయాణికులు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో భద్రతను రెట్టింపు చేశారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు విజయవాడ రైల్వేస్టేషన్ జంక్షన్‌గా ఉంది. పండిట్‌నెహ్రూ బస్‌స్టేషన్, షాపింగ్ మాల్స్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర నిఘా వర్గాల ఆదేశాలతో పోలీసులు అన్ని ప్రదేశాలను జల్లెడపడుతున్నారు. రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్‌లో ఇప్పటి వరకు బేస్ క్యాంప్‌ల సంఖ్యను పెంపుదల చేశారు. సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలిచ్చారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పోలీసులు నగరంలోని లాడ్జిలు, హోటళ్లు, అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేస్తున్నారు. రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, వాహనాలను ఏర్పాటు చేశారు. నిర్మానుష్య ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహిస్తూ సోదాలు చేస్తున్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు రాత్రిపూట విధుల్లో కచ్చితంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అనుమానిత వ్యక్తులను ఐరిస్ వాహనం ద్వారా తనిఖీ చేసిన అనంతరం కౌన్సెలింగ్ చేస్తున్నారు. అనుమానిత వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో..

అటు ఉత్తరాది, ఇటు దక్షిణాది నుంచి రాకపోకలు సాగించే రైళ్లకు విజయవాడస్టేషన్ ప్రధాన జంక్షన్‌గా ఉంది. నిత్యం వేలాది మంది ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ స్టేషన్ నిరంతరం ప్రయాణికులు, పార్శిల్ సర్వీసులతో కిటకిటలాడుతూ ఉంటుంది. ప్రవేశ ద్వారాలతోపాటు ట్రాక్‌ల వైపు నుంచి ఉన్న మార్గాల్లోను జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు భద్రతను పెంచారు. సంయుక్తంగా మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నారు. స్టేషన్ చుట్టూ ఉన్న సీసీ కెమెరాలను 24/7 పరిశీలిస్తున్నారు. కొంతమంది సివిల్ దుస్తుల్లో నిఘా పెట్టారు. ప్రయాణికుల లగేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే రైళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు.

పీఎన్‌బీఎస్‌లో..



విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుంచి నిత్యం లక్షలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. మొత్తం 60 ప్లాట్‌ఫాంల నుంచి ప్రయాణికులు వస్తూపోతూ ఉంటారు. ప్లాట్‌ఫాంలపై గస్తీని రెట్టింపు చేశారు. బస్సుల్లోకి ఎక్కే, దిగే ప్రయాణికుల లగేజీలను డాగ్, బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు చేస్తున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని ప్రదేశాలను సిబ్బంది నిశితంగా పరిశీలిస్తున్నారు.

విమానాశ్రయంలో మరింత కట్టుదిట్టం

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం మూడంచెల భద్రతా వలయంలోకి వచ్చింది. దేశ వ్యాప్తంగా ఎయిర్‌పోర్టుల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలను తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించటంతో విజయవాడ విమానాశ్రయంలో కూడా భద్రతా వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. ఎయిర్‌పోర్టులో సీఐఎస్ఎఫ్, ఎస్‌పీఎఫ్, స్థానిక పోలీసులు మూడంచెల విధానంలో తనిఖీలు చేపడుతున్నారు. లోపలికి వచ్చే వాహనాలను స్థానిక పోలీసులు పరిశీలిస్తుండగా.. ప్రయాణికులను ఎస్‌పీఎఫ్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఇమిగ్రేషన్, కస్టమ్స్ అధికారులు ప్రయాణికుల వివరాలను తెలుసుకుంటున్నారు. విమానాశ్రయం నుంచి షార్జాకు అంతర్జాతీయ సర్వీసులు, దేశీయంగా ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కడప, విశాఖపట్నంలకు రోజూ 50 సర్వీసుల వరకు నడుస్తున్నాయి.

ఇంద్రకీలాద్రిపై..

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద దేవాలయం ఇంద్రకీలాద్రిపై పోలీసుల నిఘా కొనసాగుతోంది. దేవస్థానం అణువణువున ఏం జరుగుతుందో తెలుసుకోవటానికి వీలుగా సీసీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నాయి. దేవాలయంలోకి వెళ్లే క్యూల దగ్గర పోలీసులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశారు. రాజగోపురం, చిన్న రాజగోపురం, మహామండప ప్రాంతాలతో పాటు దిగువన కనకదుర్గానగర్ తదితర ప్రాంతాలన్నింటినీ పోలీసులు జల్లెడ పడుతున్నారు.

కొండపల్లి ఆయిల్ కంపెనీల దగ్గర నిఘా

కొండపల్లిలోని కేంద్ర ఆయిల్ సంస్థలు కట్టుదిట్టపు ఏర్పాట్లు చేపట్టాయి. హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్, గెయిల్ వంటి ఆయిల్ రిఫైనరీ కంపెనీల దగ్గర పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. ప్రధాన గేట్లను మూసివేశారు. బయట నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించటంతోపాటు, సిబ్బంది గురించి కూడా పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే లోపలికి అనుమతిస్తున్నారు.

ఎన్‌టీటీపీఎస్‌లో..

రాష్ట్రంలోనే ప్రధాన విద్యుత్ కేంద్రాల్లో ఒకటైన నార్ల తాతారావు థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఎన్‌టీటీపీఎస్) దగ్గర పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. సాధారణంగానే థర్మల్ ప్లాంట్‌లో ఎవరికీ అనుమతి ఉండదు. భారత్, పాక్‌ల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవటంతో.. శత్రువుల లక్ష్యానికి అవకాశం ఉన్న విద్యుదుత్పత్తి ప్లాంట్‌పై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. విద్యుత్ ప్లాంట్‌లోకి ఎవరూ చొరపడకుండా చర్యలు చేపట్టారు.

దుర్గగుడి నూతన ఈవోగా శీనా నాయక్ బాధ్యతల స్వీకారం

ఇంద్రకీలాద్రి, మే 9 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానం నూతన ఈవోగా వీకే శీనా నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కుటుంబసభ్యులతో ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అర్చకులు, అధికారులు సాదరస్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో ఆశీస్సులు అందజేశారు. ఈఈ కోటేశ్వరరావు, ఏఈవో రమేష్‌లు శేషవస్త్రం, ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

ఈవోగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వీకే శీనా నాయక్ మాట్లాడుతూ, గిరిజన సామాజికవర్గానికి చెందిన తనను ఈవోగా నియమించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తనవంతు కృషితో ఆలయంలో అన్నిరకాల అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. దేవస్థానానికి వన్నె తెచ్చేలా అందరి సలహాలు, సూచనలతో ముందుకు వెళతామన్నారు. ఆలయ ప్రతిష్ఠను, గౌరవాన్ని ఇనుమడింపచేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

భారత సైన్యానికి స్థైర్యం ఇవ్వాలని దుర్గమ్మకు ప్రత్యేక పూజలు..

తాజాగా భారత్-పాక్ ఘర్షణల నేపథ్యంలో పాకిస్తాన్ ముష్కరుల దాడులను తిప్పికొట్టేందుకు భారత సైన్యంలో స్థైర్యం నింపేందుకు దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్టు శీనా నాయక్ తెలిపారు. సర్వలోకాలకు, త్రిమూర్తులకు, దేవతలకు, అందరికీ శక్తినిచ్చే జగన్మాత దుర్గమ్మ అని, అమ్మవారి అనుగ్రహాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టామని తెలిపారు. దేశ క్షేమాన్ని కోరుతూ సంకల్పం చెబుతూ ఈ పూజలు జరుగుతున్నాయన్నారు.

దుర్గగుడిలో వివిధ విభాగాల పరిశీలన

ఈవోగా బాధ్యతలు చేపట్టిన శీనా నాయక్ శుక్రవారం దుర్గగుడిపై వివిధ విభాగాలను పరిశీలించారు. తొలుత అన్నప్రసాదశాలలో భక్తులకు భోజనం వడ్డించి, అన్న ప్రసాద నాణ్యతను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బందిని పిలిచి వివరాలు సేకరించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెరగాలని సూచించారు. దసరా నాటికి పనులు ఏమేరకు పూర్తవుతాయన్న దానిపై ఆయన వివరాలు సేకరించారు.

శీనా నాయక్ కలెక్టర్ జి.లక్ష్మీశను ఆయన చాంబర్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం, ప్రసాదాలను కలెక్టర్‌కు అందజేశారు.

ల్యాండ్ పూలింగ్‌తో రైతులకే మేలు

- త్వరలో విధివిధానాలు వెల్లడిస్తాం: ఆర్డీవో చైతన్య
- కేతనకొండ, కాచవరం గ్రామాల్లో గ్రామసభలు
- స్పష్టమైన హామీ ఇచ్చే వరకు భూములిచ్చేది లేదు: రైతులు


గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో చైతన్య

ఇబ్రహీంపట్నం, మే 9(ఆంధ్రజ్యోతి): ల్యాండ్ పూలింగ్ వల్ల భూములిచ్చే రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుందే తప్ప నష్టపరచదని విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య అన్నారు. మండలంలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి భూసేకరణ చేయాలనుకుంటున్న కేతనకొండ, కాచవరం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో ఆర్డీవో మాట్లాడారు. రైతులు తెలిపిన అభ్యంతరాలన్నీ న్యాయమైనవే అన్నారు. అమరావతికి భూములిచ్చిన రైతులకు ఏడాదికి ప్రభుత్వం ఎకరానికి రూ.30 వేలు కౌలు చెల్లించిందని, ప్రతి ఏడాది 10 శాతం పెంచుతుందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో స్పోర్ట్స్ సిటీకి భూములిచ్చే రైతుల కు ప్రభుత్వం కౌలు చెల్లింస్తుందన్నారు. ఎకరా భూమి ఇచ్చిన రైతుకు 4,840 గజాల భూమిని ప్రభుత్వం అభివృద్ధి చేసి ఇస్తుందన్నారు. ఈ ప్రాంతంలో స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ రావడం వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు.విధి విధానాలు త్వరలోనే స్పష్టం చేస్తామన్నారు. భూములిచ్చే రైతులకు ఏం చేస్తారో స్పష్టమైన హామీ ఇవ్వకుండా భూములు ఇచ్చేది లేదని కొందరు రైతులు అభ్యంతరం తెలిపారు. తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల తనిఖీకి సరికొత్త యాప్

మొగల్రాజపురం : ప్రజాపంపిణీ వ్యవస్థలో జవాబుదారీతనం పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇన్‌స్పెక్షన్ యాప్ ను తీసుకొచ్చింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్ ఆదేశాల మేరకు కమిషనరేట్ అధికారులు ముత్యాల ప్రసాద్, కుమార్, ఏఎస్వో-2 శ్రీనివాసులు నగరంలో సర్కిల్-2 పరిధిలోని సత్యనారాయణపురం, చుట్టుగుంట, కృష్ణలంకలోని ఐదు రేషన్ షాపుల్లో యాప్ పనితీరును పరిశీలించారు. రేషన్‌షాపులు, ఎంఎల్ఎస్ పాయింట్లు, పెట్రోల్ బంకులు, గోడౌన్లు తనిఖీ చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో, క్షేత్రస్థాయిలో స్టాకుకు మధ్య తేడాలు, షాపులు ఎవరు నిర్వహిస్తున్నారు వంటివి ఈ యాప్ ద్వారా తనిఖీ చేయొచ్చని అధికారి ప్రసాద్ తెలిపారు.

కోల్డ్ స్టోరేజి పరిహారంపై ఉత్కంఠ!

- నేడు బాధితులకు చెల్లింపులు
- అంతుబట్టని యాజమాన్య వైఖరి
- రైతులకు అందని సమాచారం

(ఆంధ్రజ్యోతి-జగ్గయ్యపేట)

జగ్గయ్యపేట సమీపంలో తొర్రగుంటపాలెంలో సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజి బాధితులకు యాజమాన్యం శనివారం నష్టపరిహారం చెల్లిస్తానని ఇచ్చిన హామీ అమలుపై రైతుల్లో ఉత్కంఠ రేపుతోంది. యాజమాన్యం నుంచి, అధికారుల నుంచి.. రైతులకు శుక్రవారం రాత్రివరకు ఎలాంటి సమాచారం అందకపోవటంతో ఆందోళన నెలకొంది. రెండ్రోజుల క్రితం కోల్డ్‌స్టోరేజి ముఖ్య భాగస్వాములు రావూరి శ్రీనివాసరావు, హరి నరసింహారావులు విజయవాడలో మార్కెటింగ్‌శాఖ ఏడీ మంగమ్మను కలిసి 2023, 24 సంవత్సరాల్లో మిర్చి, ఇతర అపరాల ధరలను నిర్ణయించాలని లేఖ ఇవ్వటం కలకలం రేపుతోంది. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సమక్షంలో, తహసీల్దార్ మనోహర్, సీఐ వెంకటేశ్వర్లు, ఏఎంసీ సెక్రటరి నరసింహారావుల ఆధ్వర్యంలో యాజమాన్యం గత ఏప్రిల్‌లో రైతులతో సమావేశం నిర్వహించి ఈనెల 10న రూ.2 కోట్ల మేర చెక్కులు అందజేస్తామని అంగీకరించింది. అంతకుముందు ఏఎంసీలో మిర్చి, ఇతర అపరాల ధరలను రైతులు, యాజమాన్యం కలిసి ధరలు నిర్ణయించారు. తాజాగా యాజమాన్య ప్రతినిధులు మళ్లీ మార్కెటింగ్‌శాఖ ఏడీని కలిసి ధరలు తెలియజేయాలని లేఖ ఇవ్వటం వెనుక అంతర్యం అంతుబట్టడం లేదు. రైతులు కోల్‌స్టోరేజీలో ఉంచిన సరుకు, అద్దె, వాటిపై ఇచ్చిన రుణాలకు సంబంధించి పట్టీలను తయారుచేసేందుకు నెలరోజులు గడువు కావాలని యాజమాన్యం కోరింది. మంచి ధర వస్తే అమ్ముకుందామని కోల్డ్ స్టోరేజిలో నిల్వచేసుకుంటే పంట బుగ్గి అయిందని, యాజమాన్యం సహృదయంతో పరిహారం ఇస్తామంటే నష్టమైనా అంగీకరిస్తే ఇప్పుడు మళ్లీ ధరలపై కొర్రీ పెట్టడమేమిటని ప్రశ్నిస్తున్నారు. గడువు దగ్గర పడినా యాజమాన్యం, అధికారుల నుంచి సమాచారం రావకపోవటంపై కొందరు రైతులు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను కలిసి వివరించినట్లు సమాచారం. తహసీల్దార్ మనోహర్‌ను ఈఅంశంపై ప్రశ్నించగా తమకు యాజమాన్యం నుంచి సమాచారం లేదని తెలిపారు.

గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుల పరిష్కారం

కలెక్టరేట్, మే 9 (ఆంధ్రజ్యోతి) : రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి తుళ్లూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ అధికారులను ఆదేశించారు. రాజధాని రైతుల ఫిర్యాదులను అదనపు కమిషనర్ వారికి తెలియజేశారు. లంక భూముల సమస్యను పలువురు అర్జీదారులు అధికారుల దృష్టికి తీసుకురాగా, ఈ అంశంపై గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటామని అదనపు కమిషనర్ వారికి తెలియజేశారు. అదేవిధంగా జీఐఎస్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యలపై అమరావతిలో రైతులు ఫిర్యాదు చేయగా, అదనపు కమిషనర్ తక్షణమే సమస్యను పరిష్కరించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దని సూచించారు. ప్రతి శుక్రవారం జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ డేలో 23 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వర్ణమేరీ, బి.సాయి శ్రీనివాస్ నాయక్, జి.రవీందర్, ఎం.శేషిరెడ్డి, కేఎస్.భాగ్యరేఖ, పి.పద్మావతి, జీ.భీమారావు, జీఆర్ఎం నోడల్ అధికారి పి.జయశ్రీ, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజ్ కసిరెడ్డికి జైలులో ప్రత్యేక సదుపాయాలు

విజయవాడ, మే 9 (ఆంధ్రజ్యోతి) : మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి విజయవాడ జిల్లా జైలులో ఉన్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి ఏసీబీ కోర్టు అనుమతిచ్చింది. దీనికి సంబంధించి శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. తీవ్రమైన వెన్ను నొప్పి ఉన్నందున జైలులో మంచం, దిండు ఇవ్వాలని ఏసీబీ కోర్టులో కొద్దిరోజుల క్రితం పిటిషన్ దాఖలు చేశారు. దోమ తెరను ఏర్పాటు చేయాలని, ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇంటి నుంచి భోజనాన్ని అనుమతించాలని, జైలులో ఉన్న దేవాలయాన్ని సందర్శించేందుకు అనుమతివ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై వాదనలు ముగిసిన అనంతరం న్యాయాధికారి పి.భాస్కరరావు ఆదేశాలు జారీచేశారు. జైలులో రాజ్‌కసిరెడ్డికి ఇనుప మంచం, దిండు, దోమతెర ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా వైద్యులతో సంప్రదించి ప్రత్యేక భోజనం సమకూర్చాలని తెలిపారు. వారంలో ఆరుసార్లు న్యాయవాదులతో ములాఖత్ అవ్వడానికి అనుమతిస్తూ ఆదేశాలిచ్చారు.

వ్యవసాయ పర్యావరణ కూటమిలో రైతు సాధికార సంస్థకు సభ్యత్వం

అమరావతి, మే 9 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ పర్యావరణ కూటమిలో ఏపీ రైతు సాధికార సంస్థ సభ్యత్వం తీసుకోనుంది. దీనివల్ల రైతు సాధికారత, సుస్థిర, సహజ వ్యవసాయం, వాతావరణ స్థితి స్థాపకత, పర్యావరణం కోసం ఏపీ సామాజిక సహజ వ్యవసాయం పేరుతో రైతు సాధికార సంస్థ మార్గదర్శక ప్రయత్నాలకు గుర్తింపుగా కూటమిలో సభ్యత్వం తీసుకోనుంది. ఈ మేరకు వ్యవసాయ పర్యావరణ కూటమి నుండి రైతుసాధికార సంస్థకు ఆహ్వానం అందడంతో, సభ్యత్వానికి ఎటువంటి ఆర్థిక బాధ్యత లేనందున కూటమిలో చేరడానికి రైతు సాధికార సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

విద్యా విధానాలపై ఏపీటీఎఫ్ ధర్నాలు

అమరావతి : ప్రభుత్వ విద్యా విధానాలను వ్యతిరేకిస్తూ ఏపీటీఎఫ్-257 శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేసింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని జిల్లాల్లో జరిగిన ధర్నాల్లో టీచర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల బాపట్లలో, ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి శ్రీకాకుళంలో పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యార్థులకు ఏపీ-ఏఐసీఈటీ ఇంటర్న్‌షిప్స్

అమరావతి : రాష్ట్ర విద్యార్థులకు ఉన్నత విద్యామండలి, జాతీయ సాంకేతిక విద్యా మండలి సంయుక్తంగా వేసవి స్వల్ప కాలిక ఇంటర్న్‌షిప్‌లు అందించనున్నాయి. దీనికి సంబంధించిన డ్యాష్ బోర్డును ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి శుక్రవారం ప్రారంభించారు. ఈ ఏడాది మూడు లక్షల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తారు. ఈ నెల 7 నుంచి 18 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 23న విద్యార్థుల ఎంపిక జరుగుతుందని, 25న ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటిస్తారని వివరించింది. జూలై 27 నాటికి ఈ ఇంటర్న్‌షిప్‌లు పూర్తవుతాయి.

మల్టీక్రాప్ చేపట్టేలా రైతులు అడుగులు వేయాలి

గవర్నర్‌పేట : రైతులు బహుళ పంటల (మల్టీక్రాప్)ను చేపట్టేలా అడుగులు వేయాలని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణలోని రైతు శిక్షణ కేంద్రంలో రాష్ట్రానికి చెందిన మిర్చి, టమాటా రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులతో మేధోమదన సదస్సును ఆయన ప్రారంభించారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం

అమరావతి రైల్వే లైను నిర్మాణానికి ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లాల్లో భూముల సర్వే, పెగ్ మార్కింగ్ పూర్తి

- భూములిచ్చేందుకు దాదాపు రైతులందరూ అంగీకారం
- తుది నోటిఫికేషన్ విడుదలకు అధికారుల కసరత్తు

రాజధాని అమరావతి రైల్వే లైను నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రైల్వే లైను కోసం ఎనిమిది మండలాల్లోని 22 గ్రామాల్లో అధికారులు భూమిని సేకరిస్తున్నారు. రైల్వే ట్రాక్ వెళ్లే మార్గంలో ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలోని 12 గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ రెండు జిల్లాల్లో భూముల సర్వే పూర్తయింది. 12 గ్రామాల పరిధిలో ట్రాక్ నిర్మాణానికి కావాల్సిన భూమిని అధికారులు గుర్తించి, లెక్కించి పెగ్ మార్కింగ్ కూడా వేశారు. రైతుల నుంచి చెప్పుకోదగిన అభ్యంతరాలు లేకపోవడంతో గ్రామాల వారీగా భూసేకరణకు కొద్ది రోజుల్లో తుది నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నామని రెవెన్యూ అధికారి ఒకరు పేర్కొన్నారు. భూములు కోల్పోతు న్న రైతులకు త్వరలో రైల్వే శాఖ పరిహారం చెల్లిస్తుందని తెలిపారు.



వీరులపాడు మండలం చెన్నారావుపాలెంలో పెగ్ మార్కింగ్ చేస్తున్న రెవెన్యూ, రైల్వే అధికారులు

రైల్వే లైను వెళ్లే గ్రామాలు

- ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో ఎర్రుపాలెం, కేసీరెడ్డిపల్లి
- ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో గూడెం మాధవరం, పెద్దాపురం, అల్లూరు, చెన్నారావుపాలెం, జుజ్జూరు, నరసింహారావుపాలెం
- కంచికచర్ల మండలంలో గొట్టుముక్కల, పరిటాల
- ఇబ్రహీంపట్నం మండలంలో చిలుకూరు, దాములూరు
- పల్నాడుజిల్లా అమరావతి మండలంలో వైకుంఠపురం, యండ్రాయి, కర్లపూడి
- గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో వడ్డమాను, మోతడక
- తాడికొండ మండలంలో పెదపరిమి, తాడికొండ, కంతేరు
- పెదకాకాని మండలంలో పెదకాకాని, కొప్పురావూరు

Rail connectivity to Amravati, capital of Andhra Pradesh

అమరావతి రైల్వే లైను మ్యాప్



(కంచికచర్ల - ఆంధ్రజ్యోతి)

సీఎం చంద్రబాబునాయుడు చొరవ వల్ల నవ్యాంధ్ర రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం కొత్త రైల్వే లైను మంజూరు చేసిన సంగతి విదితమే. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి రాజధాని మీదుగా గుంటూరు జిల్లా నంబూరు వరకు కొత్త లైను ఏర్పాటు చేయనున్నారు. కొత్త రైల్వేలైను మొత్తం 56.53 కిలోమీటర్లు ఉండగా, ట్రాక్, రైల్వే స్టేషన్ల నిర్మాణం కోసం 892 ఎకరాల భూమి అవసరం. గుంటూరు జిల్లాలో 199.20 ఎకరాలు, పల్నాడు జిల్లాలో 333.95 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 334.62 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 24.24 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ఇందులో ప్రభుత్వ భూమి 98.20 ఎకరాలు, ఈనాం భూములు 52.01 ఎకరాలు, ప్రైవేట్ భూములు 741.80 ఎకరాలు ఉన్నట్టుగా అధికారులు లెక్కించారు. ఎన్టీఆర్ జిల్లాలో కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో 297 ఎకరాలకు సంబంధించి భూసేకరణ విషయంలో రైతుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదు. భూములిచ్చేందుకు దాదాపుగా రైతులందరూ అంగీకరించారు. తమకు పరిహారంతో పాటుగా ఉపాధి కూడా చూపాలని 30 మంది రైతులు మాత్రం అధికారులకు విన్నవించారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

పల్నాడు, గుంటూరు జిల్లాలో ఆలస్యం

పల్నాడు, గుంటూరు జిల్లాల్లో భూసేకరణ ప్రక్రియ ఆలస్యమవుతోంది. అక్కడి రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు రావటం లేదు. రైతుల అభ్యంతరం వల్ల సేకరణ విషయంలో అధికారులు ముందడుగు వేయటానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి.

ఎర్రుపాలెం నుంచి అమరావతి వరకు 27 కిలోమీటర్ల ట్రాక్

మొత్తం 56.53 కిలోమీటర్ల రైల్వే లైనుకు సంబంధించి మొదటి దశలో ఎర్రుపాలెం నుంచి అమరావతి వరకు 27 కిలోమీటర్ల మేర ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. నదిపై 3.2 కిలోమీటర్ల మేర వంతెన నిర్మించనున్నారు. మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేస్తామని రైల్వే అధికారులు చెబుతుండగా, సీఎం చంద్రబాబునాయుడు మాత్రం రెండేళ్లలో పూర్తి చేయాలని గట్టిగా పట్టుపడుతున్నారు. ట్రాక్ నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తవుతాయని, కృష్ణానదిపై వం తెన నిర్మాణానికి మూడేళ్లు పడుతుందని రైల్వే అధికారులు అంటున్నారు. మొ త్తం ప్రాజెక్టు వ్యయం రూ.2,047 కోట్లు. ఆ మొత్తం కేంద్ర ప్రభుత్వం భరిస్తోం ది. మొదటి దశలో 27 కిలోమీటర్ల ట్రాక్ నిర్మాణానికి రూ.450 కోట్లు, 3.2 కిలోమీటర్ల వంతెనకు రూ.350 కోట్లు ఖర్చు అవుతాయని ప్రాథమిక అంచనా. ఈ పనులను రెండు ప్యాకేజీలుగా విభజించి ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో టెండర్లు పిలిచేందుకు రైల్వే అధికారులు కసరత్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 130,139, 150
చికెన్ విత్ స్కిన్ 250
చికెన్ స్కిన్‌లెస్ 260
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 470



వర్షితకు ఎంపీ శివనాథ్ అభినందనలు

వన్‌టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి): భోపాల్‌లో లోయర్ లేక్ వేదికగా గత నెల 24 నుంచి 28 వరకు నిర్వహించిన 35వ నేషనల్ కేనోయ్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన గొలుగూరి వర్షితను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ వర్షితను శాలువాతో సత్కరించారు. పటమటలోని ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వర్షిత చదువులలో, క్రీడలలో రాణించి భవిష్యత్తు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు. వర్షిత తండ్రి రాజేష్‌రెడ్డి, విజయకృష్ణ సూపర్‌బజార్ చైర్మన్ వెలగ సురేష్ పాల్గొన్నారు.





లారీ ఓనర్స్ అసోసియేషన్, లయోలా వాకర్స్, అమరావతి రన్నర్స్ ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో గద్దె అనురాధ, గద్దె క్రాంతికుమార్ తదితరులు

పాక్ దాడులను సహించేది లేదు

భారత సైనికులకు మద్దతుగా జరిగిన ర్యాలీలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

పటమట, మే 9 (ఆంధ్రజ్యోతి): భారతదేశం శాంతియుత దేశం అని, అలా అని పాక్ దాడులను సహించేది లేదని, పాకిస్థాన్ దాడుల నియంత్రణ కోసమే ఎదురు దాడులకు దిగాల్సి వచ్చిందని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. భారత సైనికులకు మద్దతుగా, మురళీ నాయక్‌కు నివాళి అర్పిస్తూ శుక్రవారం బెంజిసర్కిల్ వద్ద రిలయన్స్ ట్రెండ్స్ నుంచి డీవీ మనార్ వరకు లారీ ఓనర్స్ అసోసియేషన్, లయోలా వాకర్స్, అమరావతి రన్నర్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మతతత్వాలు రెచ్చగొట్టే వారికి బుద్ధి చెప్పేందుకు భారతీయులంతా ఏకం కావాలన్నారు. కులాలు వేరైనా మతాలు వేరైనా తామంతా భారతీయుల మన్నారు. టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం భారత్ జవానులు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతు న్నారన్నారు. పాకిస్థాన్ దాడుల్లో మరణించిన మురళీ నాయక్‌కు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి యావత్ దేశం అండగా ఉంటుందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర సరిహద్దులో మాక్ డ్రిల్స్ చేయిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారన్నారు.



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న యునైటెడ్ ముస్లిం మైనార్టీ ఫోర్స్ కార్యకర్తలు

యుద్ధానికి మేము సైతం ...

భారత ప్రభుత్వం ఆదేశిస్తే తాము కూడా ప్రత్యక్ష యుద్ధంతో పాల్గొని పాకిస్థాన్ ఉగ్రవాదులను తుదముట్టిస్తామని యూఎంఎంఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బెజవాడ నజీర్, రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ సుభానిలు పేర్కొన్నారు. 11వ డివిజన్ తంగెళ్లమూడివారి వీధిలో శుక్రవారం సంస్థ కార్యాలయంలో మౌలానా షేక్ మక్బూల్ అహ్మద్ నజ్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భారత్‌కు విజయం కలగాలని ఆకాంక్షించారు. యుద్ధంలో అసువులు బాసిన ఆంధ్రా సైనికుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. యావత్ ముస్లిం సమాజం భారత్ ప్రభుత్వానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆలి, అఫ్సర్, షేక్ కలీల్ తదితరులు పాల్గొన్నారు.

రెండు నగరాలను నిర్మించిన ఘనత చంద్రబాబుదే

ఎంపీ కేశినేని శివనాథ్

భారతీనగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లోని సైబర్ సిటీని నిర్మాణం చేసి అభివృద్ధి చేసినట్లుగా నేడు ఆంధ్రప్రదేశ్‌లో అమరావతిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి చేయనున్నారని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. తూర్పు పరిధిలోని మూడో డివిజన్ కరెన్సీనగర్‌లో శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే పలు రోడ్ల నిర్మాణ పనులను, నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దేశంలో రెండు ప్రధాన నగరాలను నిర్మించి అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ త్వరలోనే డివిజన్‌లో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బొప్పన భవకుమార్, తుమాటి ప్రేమ్‌నాథ్, గద్దె క్రాంతి కుమార్, కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీ పెద్దల సమావేశంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ

గుణదల: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు శుక్రవారం 5వ డివిజన్లో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. క్రీస్తురాజపురంలో ఉంటున్న గుడిపాటి ప్రకాష్‌కు టిఫిన్ బండిని అందజేశారు. అనంతరం ఫిలిం కాలనీలో ఏర్పాటు చేస్తున్న విజయ గణపతి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో గద్దె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ అధ్యక్షుడు నందిపాటి దేవానంద్, గుడిపాటి కెనడి, మాచర్ల ఆనంద్, షేక్ షరీఫ్, కోడూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గుంటతిప్ప డ్రెయిన్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి

● నగర కమిషనర్ ధ్యానచంద్ర

ఆటోనగర్/ గుణదల: వర్షాకాలం నాటికి గుంటతిప్ప డ్రెయిన్లో పూడికతీత పనులు పూర్తి చేసి మురుగునీరు సజావుగా పారుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం ఆటోనగర్ వద్దగల గుంటతిప్ప డ్రెయిన్లో పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. నీటి ప్రవాహానికి అడ్డుపడే ఆక్రమణలు ఏమైనా ఉంటే అటువంటి వాటిని తొలగించాలన్నారు. ఈ విషయమై టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి అయోధ్యనగర్లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమీ, వైద్య అధికారి గోపాలకృష్ణ నాయక్, ఉన్నత అధికారులు పి.సత్యనారాయణ, సామ్రాజ్యం, డాక్టర్ బాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గుంటతిప్ప డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ట్రాఫిక్ సమస్యపై కమిషనర్ సమీక్ష

కార్పొరేషన్: నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ ధ్యానచంద్ర ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. నగరంలోని ట్రాఫిక్ సమస్యలు, రహదారి కిక్కిరిసిన ప్రాంతాలు, అవరోధాలపై కమిషనర్ ట్రాఫిక్ పోలీసు అధికారులు, పట్టణ ప్రణాళిక శాఖ ప్రతినిధులతో చర్చించారు. ఈ సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ (ఏడీసీపీ) ప్రసన్నకుమార్, సీఐ ఉమామహేశ్వరరావు, సీఐ సత్యరమేష్, చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, డీసీపీ చంద్రబోస్, ఏసీపీ మోహన్‌బాబు పాల్గొన్నారు.

వినూత్న ఆవిష్కరణలను నగరంలో అమలు చేయండి

●కార్పొరేటర్లను కోరిన కమిషనర్ ధ్యానచంద్ర

కార్పొరేషన్, మే 9 (ఆంధ్రజ్యోతి) : వినూత్న ఆవిష్కరణలను విజయవాడ నగరపాలకసంస్థలో కూడా అమలు చేయాలని విజ్ఞాన యాత్రకు వెళ్లిన కార్పొరేటర్లను కమిషనర్ ధ్యానచంద్ర కోరారు. నగరపాలకసంస్థ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం కార్పొరేటర్ల బృందం కమిషనర్ ధ్యానచంద్రను కలిశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని బెంగళూరు, మైసూరు, మధురై, నాగర్‌కోయిల్, తిరువనంతపురం, కొచ్చి నగరపాలకసంస్థలలో పరిశీలించిన వినూత్న ప్రాజెక్టులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేటర్ల బృందం కమిషనర్‌కు వివరించింది. నగర అభివృద్ధికి వినూత్న ఆవిష్కరణలను విజయవాడ నగరపాలకసంస్థలో కూడా అమలు చేయడానికి సిఫార్సులు చేశారు. అనంతరం కార్పొరేటర్ల బృందం కమిషనర్ ధ్యానచంద్రను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజరెడ్డి, వైసీపీ ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు మొహమ్మద్ ఇర్ఫాన్, నిర్మల కుమారి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో సంగీత కచేరీ

ఇంద్రకీలాద్రి, మే 9 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై ఉన్న కళావేదిక మీద శుక్రవారం విజయనగరానికి చెందిన సప్త స్వరాలయ సంగీత విద్యార్థులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి స్వరార్చన నిర్వహించారు. తమ్మిన రవికుమార్ ఆధ్వర్యంలో సంగీత విద్యార్థులు పలు భక్తి కీర్తనలు ఆలపించారు. అనంతరం అధికారులు కళాకారులను అభినందించి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

తూనికలు కొలతల శాఖ అవగాహన సదస్సులు

మొగల్రాజపురం, మే 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా తూనికలు కొలతలశాఖ అధికారులు మాల్స్‌లో శుక్రవారం వినియోగదారులతో సదస్సులు నిర్వహించారు. జిల్లా కంట్రోలర్ కృష్ణచైతన్య ఆదేశాల మేరకు నందిగామ అసిస్టెంట్ కంట్రోలర్ భానుప్రసాద్ నందిగామ రిలయన్స్ మాల్‌లో, విజయవాడ అసిస్టెంట్ కంట్రోలర్ బి.కుమారి గాంధీనగర్ డి-మార్ట్‌లో, సర్కిల్ -1 విజయవాడ ఇన్‌స్పెక్టర్ ఐ.బి.కే మునిరాజా మొగల్రాజపురం మెట్రోలో సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో మాల్స్‌లో విక్రయించే నిత్యావసరాల కొనుగోలు సమయంలో వినియోగదారులు గమనించాల్సిన అంశాలు ముఖ్యంగా ప్యాకింగ్ సరుకులకు సంబంధించి ఖచ్చితమైన తూకం, ధర, తయారీ, ఎక్స్‌పైరీ తేదీ, బ్యాచ్ నంబర్ చూడటం, ప్యాకింగ్ కాని సరుకులు కొనుగోలు చేసేటపుడు సరుకుల నాణ్యత, ధరల్లో వ్యత్యాసం చూడాలని చెప్పారు. మాల్స్ సిబ్బంది నిబంధనల ప్రకారం వినియోగదారులకు ఖచ్చితంగా బిల్ ఇవ్వాలని, ప్యాకింగ్ సరుకులు నిబంధనల మేరకు ఉన్న వాటినే విక్రయించాలని సూచించారు.



మొగల్రాజపురం మెట్రోలో..



శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ సర్వీస్ రోడ్డులో నిలిపిన వాహనాలు

సర్వీస్ రోడ్డులో అక్రమ పార్కింగ్

● శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీవాసుల పాట్లు

భారతీనగర్, ఆంధ్రజ్యోతి: శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ సర్వీస్ రోడ్డులోని అక్రమ పార్కింగ్‌తో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సర్వీస్ రోడ్డు మహానాడు రోడ్డు జంక్షన్ నుంచి రమేష్ ఆసుపత్రి సెంటర్ వరకు ఉంది. ఈ సర్వీస్ రోడ్డు ఏలూరు జాతీయ రహదారి వెంబడి ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈరోడ్డు వెంబడి పలు, ప్రైవేట్ సంస్థలు, భోజన హోటల్స్ ఉన్నాయి. వీటికోసం వచ్చే ప్రజలు తమ వాహనాలను సర్వీస్‌రోడ్డులో నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఈ వాహనాలు గంటల తరబడి ఉండడంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

నకిలీ వైద్య పరికరాన్ని విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారుల పై కేసు

వన్‌టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి): నకిలీ వైద్య పరికరానికి ప్రముఖ కంపెనీ స్టిక్కర్లు వేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారులపై శుక్రవారం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నకిలీ టచ్ బ్లడ్ గ్లాస్ టెస్ట్ స్ట్రిప్‌కు ప్రముఖ వైద్య పరికాల పేరును ముద్రించి వన్‌టౌన్ మార్కెట్‌లోని పలు ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్‌కు విక్రయిస్తున్నట్లు సమాచారం ఆ కంపెనీ ప్రతినిధులకు తెలిసింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా తనిఖీలు నిర్వహించారు. భావన్నారాయణ వీధిలోని ఎస్‌జీ ఎంటర్‌ప్రైజెస్ సర్జికల్ షాపులో 42 నకిలీ స్ట్రిప్స్ ప్యాకెట్లు, శ్రీరూప ఫార్మా డిస్ట్రిబ్యూటర్ షాపులో 3నకిలీ స్ట్రిప్స్ ప్యాకెట్లు లభించాయి. షాపుల యజమానులను అదుపులోకి తీసుకుని, నకిలీ స్ట్రిప్స్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యాసాగర్ అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు

జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

గాంధీనగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రస్తుత సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏ.విద్యాసాగర్ అభ్యర్థిత్వానికి తమ మద్దతు తెలియజేస్తూ జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. గాంధీనగర్‌లోని ఎన్జీవోహోంలో ఈ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించగలిగే సమర్థత కలిగిన నాయకుడు విద్యాసాగర్ అని అన్నారు. ఆయన చేపట్టిన ప్రతీ పదవికి ఆయన న్యాయం చేశారన్నారు. జిల్లా సహాధ్యక్షుడు వీవీప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి పి.రమేష్, సభ్యులు సతీష్‌కుమార్, జి.రామకృష్ణ, ఎం.రాజుబాబు, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.



GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235076

PLOT FOR SALE

విజయవాడ, పాత 5వ రూట్, పాలిటెక్నిక్ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ గల ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్రదించండి. సెల్ : 93934 75164, 93999 96959
AJB- 235112

నున్న బైపాస్ అనుకుని 170 చ.గజాలు స్థలం + 3 వైపులా రోడ్లు. మొత్తం 10 సెంట్లు రూ 50 లక్షలు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకునే వారే సంప్రదించగలరు. 83175 28192
AJB-302

EDUCATION

Prabhas Colleges, VJA (Inter, Degree & P.G. (Arts & Sciences) & B.Ed., Courses Admissions Open for 2025-26. Ph : 76709 41483, 99634 72819.
AJB- 20

★ ఉన్నత ఉద్యోగం కావాలా? చదవండి B.Sc. అగ్రికల్చర్ - 4 సం॥, Forensic Sci : 3 సం॥, B.Sc. సైబర్ ఫోరెన్సిక్ - 3 సం॥, B.Sc. Comp. Sci. with AI & ML స్పెషలైజేషన్ - 3 సం॥. అర్హత : ఇంటర్. అడ్మిషన్లకై @ 9912178237, 8465874837
AJV_4778

REAL ESTATE

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్స్ మరియు డోర్ టు డోర్ సర్వీస్ చేయుటకు అనుభవజ్ఞులైన వాళ్ళు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 98855 99966
AJB-235110

HOUSE FOR SALE

పోరంకిలో 2BHK, 43 Lakhs, పెనమలూరులో 3BHK, 48 Lakhs. కంకిపాడు దగ్గర లే అవుట్ సైట్ 22000 Sq.Yard బ్యాంక్ లోన్ కలదు. సెల్: 70950 59166
AJB- 235047

ప్రసాదంపాడు నందు 55 చ.గ. స్థలములో గ్రౌండ్ ఫస్ట్ సెకండ్ ఫ్లోర్స్ గల 3 అంతస్థుల బిల్డింగు అమ్మకము. గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు అద్దె. PER MONTH 27,000/-, రేటు 55 లక్షలు. ✆ 76720 94576
AJB- 126

SALE / RENT

కానూరు నుండి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి బ్యాక్ రోడ్డులో, 2230 చ.అడుగులు 3 BHK డీలక్స్ ఫ్లాట్స్, ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 ఫ్లాట్స్ అమ్మకము / అద్దెకు (ఫ్యామిలీ). సంప్ర. సెల్: 91778 64837, 74162 50983
AJB-235018

TO-LET

ఆటోనగర్ నందు 3rd Phaseలో కమర్షియల్ మరియు Godown నిమిత్తం కొత్తగా Construction చేయబడిన Building అద్దెకు ఇవ్వబడును. Each Floor: 16000 Sft కలిగియున్న ఈ Building నందు మూడు ఫ్లోర్లు అద్దెకు ఇవ్వబడును. అనగా మొత్తం 48000 SFT అద్దెకు ఇవ్వబడును. Car పార్కింగ్ సౌకర్యం Cellar నందు కలియున్నది. ఫ్రైట్ (Goods) Lift మరియు Passenger Lift సౌకర్యం కలదు. మహానాడు రోడ్డు మరియు HT-AYUSH HOSPITAL రోడ్డుకి అతి సమీపంలో ఉన్నది. ✆ 96526 26777, 92468 48505
AJB- 235028

విజయవాడ, గాయత్రి నగర్, ఆచార్య రంగా వీధిలో 2 BHK ఫస్ట్ ఫ్లోర్, ఇండిపెండెంట్ హౌస్ (క్రైస్తవులకు మాత్రమే) అద్దెకు. సెల్ : 9246471857, 9848926691
AJB-235401

WANTED

అమెరికాలోని తెలుగు వారి ఇంట్లో ఒక సంవత్సరం వయస్సు గల చిన్న బాబు యొక్క బాగోగులు చూచుకొనుటకు వీసా ఉన్న మహిళ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సెల్: 98850 28080
AJB- 235048

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు సివిల్ ఇంజనీర్స్, డిప్లొమా హోల్డర్స్ మరియు సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి : సెల్: 73311 37909
AJB- 235308

కారు డ్రైవరు కావలెను. పెద్దకార్లు (TOYOTA FORTUNUR) నడిపిన అనుభవం గల డ్రైవర్ కావలెను. సంప్రదించండి: సెల్: 98484 67899, 98485 63456
AJB- 235111

Jobs in IT Sector (Software): Qual: Any Degree, B.Tech, M.C.A. Sal:- 4 to 5 Lacs (P/A). Location:- Chennai, Banglore, Pune, Hyd. ✆ 91210 57233.
AJB- 137

బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు రిటైర్డ్ అయిన వారు VRS తీసుకొన్న వారు టీచర్స్ మరియు గృహిణులు కావలెను. అర్హత : SSC to PG. Age : 30 above. వివరాలకు సంప్రదించండి. 99660 13779
AJB-235355

పాఠకులకు ముఖ్య గమనిక









విజయవాడ : జయరామ్	వన్‌టౌన్ : సాయిరామ్‌ప్లెక్స్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	[illegible]
విజయవాడ : ఊర్వశి INOX	[illegible]
ఎం.జి.రోడ్డు: ట్రెండ్ INOX	[illegible]
లబ్బీపేట : పివిపి సినీపోలీస్	[illegible]
లబ్బీపేట : పివిఆర్ సినిమాస్	[illegible]
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	[illegible]
పటమట : LEPL INOX	[illegible]
ఆటోనగర్ : వర్గ్ 1 సినిమాస్	[illegible]







విజయవాడ : శైలజ	మచిలీపట్నం : సిరికాంప్లెక్స్
విజయవాడ : జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : జి3 భాస్కర్
ఎంజిరోడ్ : లైలా INOX	చల్లపల్లి : సాగర్
లబ్బీపేట : పివిపి సినీపోలీస్	నూజివీడు : రామకృష్ణ
లబ్బీపేట : పివిఆర్ సినిమాస్	[illegible]
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	[illegible]
పటమట : LEPL INOX	[illegible]
ఆటోనగర్ : వర్గ్ సినీపోలీస్	[illegible]
వన్‌టౌన్ : సామ్య	[illegible]
భవానీపురం : స్వాతి	కొండపల్లి : శివకృష్ణ
[illegible]	[illegible]
పోరంకి : వెంకటకృష్ణ	[illegible]
కంకిపాడు : శ్రీరామచంద్ర	[illegible]
ఉయ్యూరు : జి3 శ్రీనివాస	[illegible]
పామర్రు : శివరామ్	[illegible]

G3 MOVIES LLP release

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130,139,150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్ల ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 470

దుర్గమ్మ సన్నిధిలో సంగీత కచేరి

ఇంద్రకీలాద్రి, మే 9 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై ఉన్న కళావేదిక మీద శుక్రవారం విజయనగరానికి చెందిన సప్త స్వరాలయ సంగీత విద్యార్థులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి స్వరార్చన నిర్వహించారు. తమ్మిన రవికుమార్ ఆధ్వర్యంలో సంగీత విద్యార్థులు పలు భక్తి కీర్తనలు ఆలపించారు. అనంతరం అధికారులు కళాకారులను అభినందించి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.



ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించండి

నగర పర్యటనలో వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

సత్యనారాయణపురం, మే 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీ శుక్రవారం తప్పనిసరిగా డ్రైడేగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు 30వ డివిజన్ రామకృష్ణాపురంలో శుక్రవారం మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిని ప్రారంభించిన కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కూలర్లు, ఫ్లవర్ వాజ్‌లు, పూలకుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలు. పాతటైర్‌లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రజల సహకారం తోనే దోమల నిర్మూలన సాధ్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, బయాలజిస్ట్ సూర్యకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యపై సమీక్ష

కార్పొరేషన్: నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగరపాలకసంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోని ట్రాఫిక్ సమస్యలు, రహదారి కిక్కిరిసిన ప్రాంతాలు, అవరోధాలపై కమిషనర్ ట్రాఫిక్ పోలీసు అధికారులు, పట్టణ ప్రణాళిక శాఖ ప్రతినిధులతో చర్చించారు. సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ (ఏడీసీపీ) ప్రసన్నకుమార్, సీఐ ఉమామహేశ్వరరావు, సీఐ సత్యరమేష్, వీఎంసీ చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, డీసీపీ చంద్రబోస్, ఏసీపీ మోహన్‌బాబు పాల్గొన్నారు.



రామకృష్ణాపురంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు

పరిహారం చెక్కు అందజేత

నగరపాలకసంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రమాదవశాత్తు చనిపోయిన మాణిక్యాలరావు కుటుంబ సభ్యులకు కమిషనర్ ధ్యానచంద్ర నష్టపరిహార చెక్కును అందజేశారు. ప్రధాన కార్యాలయంలో జూలై 15, 2023లో ప్రమాదవశాత్తు సీవెర్ లైన్‌లో పడి మాణిక్యాలరావు మృతిచెందాడు. శుక్రవారం కమిషనర్ ధ్యానచంద్ర ఆయన ఛాంబర్‌లో మాణిక్యాలరావు భార్య మేడ యశోదకు రూ. 20 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ పరిశీలన

విద్యాధరపురం: డ్రై డేను పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ పశ్చిమ తహసీల్దార్ ఇంతియాజ్ పాషా భవానీపురం లారీ స్టాండ్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. ట్యాంక్‌ను పరిశుభ్రం చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలని, సమయానుసారం ట్యాంకును పరిశుభ్రపరచాలని, బ్లీచింగ్‌ను తగు పాళ్లలో వినియోగించాలని, పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. వాటర్ ట్యాంక్ నీటి సామర్థ్యం, సరఫరా తదితరాల పై ఆయన అడిగి తెలుసుకున్నారు.


నేడే చూడండి
RAM CINEMAS
4K DIGITAL LASER, DOLBY ATMOS
(FORMERLY RAMGOPAL THEATRE)
GUNADALA, VIJAYAWADA
BOOK YOUR TICKETS IN "BOOK MY SHOW"


GRAND GALA 2ND WEEK
at NAVRANG A/c
థండర్ బోల్ట్స్
తెలుగు 3D రోజు 4 ఆటలు
11:45 AM, 3-00 PM
6:45 PM, 9-45 PM
ADVANCE BOOKING OPEN ONLINE " BOOK MY SHOW"

విజయవాడ : జయరామ్	వన్‌టౌన్ : సాయిరామ్‌స్క్రీన్స్
విజయవాడ : జీ3రాజ్‌యువరాజ్	పాయకాపురం : రవీంద్రసినిమాస్
విజయవాడ : ఊర్వశి INOX	మచిలీపట్నం : మిని రేవతి
ఎం.జి.రోడ్డు : లైలా INOX	మచిలీపట్నం : PVR వరం సెంట్రల్ హాల్
లబ్బీపేట : పివిపిసినీపోలీస్	గుడివాడ : మిని భాస్కర్
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	ఉయ్యూరు : దీపక్ మహల్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	కైకలూరు : మాగంటి థియేటర్
పటమట : LEPL INOX	కంచికచర్ల : శ్రీనివాస
అశోక్‌నగర్ : పవర్ 1 సినీపోలీస్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్‌సినిమాస్


SAMANTHA & TEAM SPECIAL VISIT TODAY
CAPITEL CINEMAS 4 PM VIJAYAWADA
MYTHRI CINEMAS 7 PM GUNTUR
శుభం
IN CINEMAS NOW

Capital CINEMAS 4K
TRENDSET MALL, BENZ CIRCLE
Book Online Tickets: Paytm TICKETNEW
NOW SHOWING


RETRO (U/A) (TEL) 10:30 AM, 10:35 PM
HIT THE THIRD CASE (A) (TEL) 10:35 AM
11:50 AM,3:00 PM,6:30 PM,9:40 PM
SINGLE (U/A) (TEL)
11:00 AM,1:40 PM,4:20 PM,4:35 PM,7:00 PM
9:45 PM,10:15 PM
SUBHAM (U/A) (TEL)
2:00 PM,3:35 PM,7:15 PM,8:10 PM,10:50 PM
KALIYUGAM 2064 (U/A) (TEL)
1:15 PM, 8:15 PM
SHINCHAN : OUR DINOSAUR DIARY (U) (TEL)
3:45 PM,6:00 PM
BLIND SPOT (U/A) (TEL)
1:45 PM, 6:10 PM
*NOTE: Timings are subject to change without any prior notice.



విజయవాడ : శైలజ	మచిలీపట్నం : సిరికాంప్లెక్స్
విజయవాడ : జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : జి3 భాస్కర్
ఎంజిరోడ్ : లైలా INOX	చల్లపల్లి : సాగర్
లబ్బీపేట : పివిపి సినీపోలీస్	గుడ్లవల్లేరు : రామకృష్ణ
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	కైకలూరు : జి3 విజయలక్ష్మి
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
పటమట : LEPL INOX	లక్ష్మీపురం : అంజనా సినీమ్యాక్స్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	నూజివీడు : సత్యనారాయణ
వన్‌టౌన్ : సౌమ్య	ఇబ్రహీంపట్నం : స్వర్ణసినీమ్యాక్స్
భవానీపురం : స్వాతి	కొండపల్లి : శివకృష్ణ
పాయకాపురం : తారాస్క్రీన్స్	కంచికచర్ల : పివిఆర్ సినీప్లెక్స్
గుణదల : రామ్ సినిమాస్	నందిగామ : జి3మయూరి
పోరంకి : వెంకటకృష్ణ	జగ్గయ్యపేట : జి3 కమల
కంకిపాడు : శ్రీరామచంద్ర	మైలవరం : సంఘమిత్ర
ఉయ్యూరు : జి3 శ్రీనివాస	తిరువూరు : వెంకటేశ్వర
పామర్రు : శివరామ్	విస్సన్నపేట : శ్రీరామ్

G3 MOVIES LLP release

భక్తులకు తప్పని ట్రాఫిక్ ఇక్కట్లు

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ఇంద్రకీలాద్రి, మే 9 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కొండ ప్రాంతానికి మెస్ మరమ్మతుల పనుల ప్రారంభం కావడంతో అమ్మవారి దర్శనానికి వాహనాల్లో వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొనక తప్పటం లేదు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సిన అధికారులు, సిబ్బంది పర్యవేణలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దుర్గగుడికి వాహనాల్లో వచ్చే భక్తులకు దుర్గాఘాట్ కొండపైన కార్లకు, కనక దుర్గానగర్‌తో పాటు విజయవాడ నగరపాలక సంస్థ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కార్లు, మినీ బస్సుల పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనానికి ప్రతి రోజూ వందలాది కార్లు, మినీ బస్సుల్లో భక్తులు తరలివస్తున్నారు. కొండపైన సుమారు 150కార్లు, కనకదుర్గానగర్‌లో 100కార్లు మాత్రమే పార్కింగ్‌కు అవకాశం ఉంది. అంతకు మించి వచ్చే వాహనాలను వీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కింగ్ స్థలంలోకి మళ్లించారు. శుక్ర, శని, ఆదివారాలు అమ్మవారి దర్శనానికి వస్తున్నారు. భక్తులు తమ కార్లను ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో అవగాహన లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కారుల్లో వచ్చే భక్తులు నేరుగా కనకదుర్గానగర్ ప్రధాన గేటు దగ్గరకు వచ్చి లోపలకు వెళ్లేందుకు అక్కడ విధుల్లో ఉన్న ప్రైవేటు సిబ్బందిని లోపలకు అనుమతించాలని కోరుతున్నారు. అయితే సిబ్బంది లోపల పార్కింగ్‌కు అవకాశం లేదని చెప్పినా కొందరు భక్తులు సిబ్బందితో ఘర్షణకు దిగుతున్నారు. వారివల్ల వెనుక వచ్చే వాహనాలు నిలిచిపోవటంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. శుక్రవారం అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున కార్లలో తరలిరావటంతో కనకదుర్గానగర్ వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. రథం సెంటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ సిబ్బంది లేకపోవటంతో వాహనదారులు అటు దేవస్థానం, ఇటు ట్రాఫిక్ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేశారు. దుర్గగుడికి వాహనాల్లో వచ్చే భక్తులకు కనీసం పార్కింగ్ ఏర్పాటు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



అన్న వితరణకు విరాళం

హైదరాబాద్‌కు చెందిన టి.మహేశ్వరసింగ్ శుక్రవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం ఈవో వి.కె.శీనానాయక్‌ను కలిసి అన్న వితరణకు రూ.1,21,000లను చెక్కు అందజేశారు. అధికారులు దాతకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు ఆశీస్సులు, ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.



ఎమ్మెల్యే సుజనా చౌదరి కోలుకోవాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

వన్‌టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని శుక్రవారం వన్‌టౌన్ పంజా సెంటర్‌లోని దర్గాలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, కూటమి నేతలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మౌలానా ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసమే పరితపించే సుజనా చౌదరికి అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు. వించిపేటలో మదర్సా, షాహి మసీదుల్లో కూడా మైనార్టీ నాయకులు ప్రార్థనలు నిర్వహించారు.

సామూహిక సీమంతాలు

సత్యనారాయణపురం, మే 9 (ఆంధ్రజ్యోతి): మహిళా సంక్షేమం టీడీపీ తోనే సాధ్యమని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 32వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్యనగర్ అగ్రిగోల్డ్ శివాలయం ఎదురుగా ఉన్న కళావేదికలో శుక్రవారం గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్ ముందుగా పసుపు, కుంకుమలతో పాటు చీరలు అందచేసి ఆశీర్వదించారు. నవజాత శిశువుల కోసం 11వస్తువులతో కూడిన బేబి కిట్‌ను అందజేశారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహనరావు, సీడీపీవో జోత్స్న సూపర్‌వైజర్ దుర్గాభవాని, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు పసుపు, కుంకుమ అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా తదితరులు

ఆపదలో ఉన్న వారికి అండగా టీడీపీ

అజిత్‌సింగ్‌నగర్ : ఆపదలో ఉన్న వారికి టీడీపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని టీడీపీ సెంట్రల్ కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ వీరమాచనేని లలిత, వల్లభనేని సతీష్, పిరియా సోమేశ్వరరావు, మల్లంపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆవిష్కరణలను నగరంలో అమలు చేయండి

కార్పొరేటర్లతో కమిషనర్ ధ్యానచంద్ర

కార్పొరేషన్, మే 9 (ఆంధ్రజ్యోతి) : వినూత్న ఆవిష్కరణలను విజయవాడ నగర పాలకసంస్థలో కూడా అమలు చేయాలని విజ్ఞానయాత్రకు వెళ్లిన కార్పొరేటర్లను కమిషనర్ ధ్యానచంద్ర కోరారు. వీఎంసీ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం కార్పొరేటర్ల బృందం కమిషనర్ ధ్యానచంద్రను కలిశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, బెంగళూరు, మైసూరు, మధురై, నాగర్‌కోయిల్, తిరువనం తపురం, కొచ్చి నగరపాలకసంస్థలలో పరిశీ లించిన వినూత్న ప్రాజెక్టులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేటర్ల బృందం కమిషనర్‌కు వివరించింది. నగర అభివృద్ధికి వినూత్న ఆవిష్కరణలను విజయ వాడ నగరపాలక సంస్థలో కూడా అమలు చేయడానికి సిఫార్సులు చేశారు. అనంతరం కార్పొరేటర్ల బృందం కమిషనర్ ధ్యానచం ద్రను సత్కరించారు. డిప్యూటీ మేయర్ అవుతూ శైలజరెడ్డి, వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు మొహమ్మద్ ఇర్ఫాన్, నిర్మల కుమారి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యాసాగర్ అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు

ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

గాంధీనగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రస్తుత సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏ.విద్యాసాగర్ అభ్యర్థిత్వానికి తమ మద్దతు తెలియజేస్తూ జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. గాంధీనగర్‌లోని ఎన్జీవోహోంలో ఈ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ గలిగే సమర్థత కలిగిన నాయకుడు విద్యాసాగర్ అని అన్నారు. ఆయన చేపట్టిన ప్రతీ పదవికి ఆయన న్యాయం చేశారన్నారు. జిల్లా సహాధ్యక్షుడు వీవీ.ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి వి.రమేష్, సభ్యులు సతీష్‌కుమార్, జి.రామకృష్ణ, ఎం.రాజుబాబు, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఇద్దరు వ్యాపారులపై కేసు

వన్‌టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి): నకిలీ వైద్య పరికరం విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారులపై శుక్రవారం కేసు నమోదు చేశారు. నకిలీ టచ్ బ్లడ్ గ్లాస్ టెస్ట్ స్ట్రిప్‌కు ప్రముఖ వైద్య పరికాల పేరును ముద్రించి వన్‌టౌన్ మార్కెట్‌లోని పలు ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్‌కు విక్రయిస్తున్నట్లు సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా తనిఖీలు నిర్వహించారు. భావన్నారాయణ వీధిలోని ఎస్‌జీ ఎంటర్ ప్రైజెస్ సర్జికల్ షాపులో 42 నకిలీ స్ట్రిప్స్ ప్యాకెట్లు, శ్రీరూప ఫార్మా డిస్ట్రిబ్యూటర్ షాపులో 3నకిలీ స్ట్రిప్స్ ప్యాకెట్లు లభిం చాయి. షాపుల యజమానులను అదుపు లోకి తీసుకుని, నకిలీ స్ట్రిప్స్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

విద్యాధరపురం: జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. న్యూ అయోధ్యనగర్‌లో సానికొమ్ము రమణారెడ్డి ఫైర్ డిపార్టుమెంట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం బైక్‌పై గొల్లపూడి పాత పోస్టాఫీసు రోడ్డులో పాల కోసం వెళ్లిన అత్త దొంతిరెడ్డి రమణమ్మ తీసుకుని ఇంటికి వస్తుండగా జెట్ ఏజెన్సీ వద్ద వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ సంఘటనలో రమణమ్మకు తీవ్రంగా గాయపడగా, రమణారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను గొల్లపూడిలోని ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదుపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వర్షితకు ఎంపీ శివనాథ్ అభినందనలు

వన్‌టౌన్, మే 9 (ఆంధ్రజ్యోతి): భోపాల్‌లో లోయర్ లేక్ వేదికగా గత నెల 24 నుంచి 28 వరకు నిర్వహించిన 35వ నేషనల్ కేనోయ్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన గొలుగూరి వర్షితను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ వర్షితను శాలువాతో సత్కరించారు. పటమటలోని ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వర్షిత చదువులలో, క్రీడలలో రాణించి భవిష్యత్తు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు. వర్షిత తండ్రి రాజేష్‌రెడ్డి, విజయకృష్ణ సూపర్‌బజార్ చైర్మన్ వెలగ సురేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్యనారాయణపురం, మే 9 (ఆంధ్రజ్యోతి): ముత్యాలంపాడు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 10గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇంజనీరు పి.రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడంకి వారి వీధి, రామాలయం వీధి, గడియారం వారి వీధి, అబ్బూరివారి వీధి, వ్యాకరణం వారి వీధి, ముదిగొండవారి వీధి, ఎన్నార్పీరోడ్డు, పురుషోత్తంవారి వీధి, గిరి వీధి, కొమ్మువారి వీధి, స్వరాహాస్పటల్ రోడ్డు, జల్లా వారి వీధి, గ్రంథాలయం వీధి, ఏకేటీపీఎం స్కూల్ రోడ్డు, శివరావు వీధి, ఒరుగువారి వీధి, పుత్తూరు వారి వీధి అంబేడ్కర్ కాలనీ, గవర్నమెంట్ ప్రెస్ ఏరియా, జీఎస్‌రాజు రోడ్డు, ఖుద్దుస్ నగర్, ఎర్రకట్ట, మ్యాంగోమార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలుగుతందన్నారు.

అజిత్‌సింగ్‌నగర్ : అజిత్‌సింగ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్రబాబు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లకు మరమ్మతుల కారణంగా తోటవారి వీధి, భరతమాత మందిరం రోడ్డు, ఉప్పలపాటి సీతారమరాజు రోడ్డు, ఆర్ అండ్ బీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

విద్యాధరపురం: భవానీపురం పరిధిలో మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంజనీర్ పి.రవీంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీచర్స్ కాలనీ, అప్పాబజార్ రోడ్డు, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, దర్గా ప్లాట్స్, 450 చదరపు అడుగుల బ్లాక్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235076

PLOT FOR SALE

విజయవాడ, పాత 5వ రూట్, పాలిటెక్నిక్ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ గల ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్రదించండి. సెల్ : 93934 75164, 93999 96959
AJB- 235112

నున్న బైపాస్ ఆనుకుని 170 చ.గజాలు స్థలం + 3 వైపులా రోడ్లు. మొత్తం 10 సెంట్లు రూ 50 లక్షలు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకునే వారే సంప్రదించగలరు. 83175 28192
AJB-302

EDUCATION

Prabhas Colleges, VJA (Inter, Degree & P.G. (Arts & Sciences) & B.Ed., Courses Admissions Open for 2025-26. Ph : 76709 41483, 99634 72819.
AJB- 20

★ ఉన్నత ఉద్యోగం కావాలా? చదవండి B.Sc. అగ్రికల్చర్ - 4 సం॥, Forensic Sci : 3 సం॥, B.Sc. సైబర్ ఫోరెన్సిక్ - 3 సం॥, B.Sc. Comp. Sci. with AI & ML స్పెషలైజేషన్ - 3 సం॥. అర్హత : ఇంటర్. అడ్మిషన్లకై @ 9912178237, 8465874837
AJV_4778

REAL ESTATE

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్స్ మరియు డోర్ టు డోర్ సర్వీస్ చేయుటకు అనుభవజ్ఞులైన వాళ్ళు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 98855 99966
AJB-235110

HOUSE FOR SALE

పోరంకిలో 2BHK, 43 Lakhs, పెనమలూరులో 3BHK, 48 Lakhs. కంకిపాడు దగ్గర లే అవుట్ సైట్ 22000 Sq.Yard బ్యాంక్ లోన్ కలదు. సెల్: 70950 59166
AJB- 235047

ప్రసాదంపాడు నందు 55 చ.గ. స్థలములో గ్రౌండ్ ఫస్ట్ సెకండ్ ఫ్లోర్స్ గల 3 అంస్తుల బిల్డింగు అమ్మకము. గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు అద్దె. PER MONTH 27,000/-, రేటు 55 లక్షలు. ✆ 76720 94576
AJB- 126

SALE / RENT

కానూరు నుండి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి బ్యాక్ రోడ్డులో, 2230 చ.అడుగులు 3 BHK డీలక్స్ ఫ్లాట్స్, ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 ఫ్లాట్స్ అమ్మకము / అద్దెకు (ఫ్యామిలీ). సంప్ర. సెల్ : 91778 64837, 74162 50983
AJB-235018

TO-LET

ఆటోనగర్ నందు 3rd Phaseలో కమర్షియల్ మరియు Godown నిమిత్తం కొత్తగా Construction చేయబడిన Building అద్దెకు ఇవ్వబడును. Each Floor: 16000 Sft కలిగియున్న ఈ Building నందు మూడు ఫ్లోర్లు అద్దెకు ఇవ్వబడును. అనగా మొత్తం 48000 SFT అద్దెకు ఇవ్వబడును. Car పార్కింగ్ సౌకర్యం Cellar నందు కలియున్నది. ఫ్రైట్ (Goods) Lift మరియు Passenger Lift సౌకర్యం కలదు. మహానాడు రోడ్డు మరియు HT-AYUSH HOSPITAL రోడ్డుకి అతి సమీపంలో ఉన్నది. ✆ 96526 26777, 92468 48505
AJB- 235028

విజయవాడ, గాయత్రి నగర్, ఆచార్య రంగా వీధిలో 2 BHK ఫస్ట్ ఫ్లోర్, ఇండిపెండెంట్ హౌస్ (క్రైస్తవులకు మాత్రమే) అద్దెకు. సెల్ : 9246471857, 9848926691
AJB-235401

WANTED

అమెరికాలోని తెలుగు వారి ఇంట్లో ఒక సంవత్సరం వయస్సు గల చిన్న బాబు యొక్క బాగోగులు చూచుకొనుటకు వీసా ఉన్న మహిళ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సెల్: 98850 28080
AJB- 235048

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు సివిల్ ఇంజనీర్స్, డిప్లోమా హోల్డర్స్ మరియు సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి : సెల్: 73311 37909
AJB- 235308

కారు డ్రైవరు కావలెను. పెద్దకార్లు (TOYOTA FORTUNUR) నడిపిన అనుభవం గల డ్రైవర్ కావలెను. సంప్రదించండి: సెల్: 98484 67899, 98485 63456
AJB- 235111

Jobs in IT Sector (Software): Qual: Any Degree, B.Tech, M.C.A. Sal:- 4 to 5 Lacs (P/A). Location:- Chennai, Banglore, Pune, Hyd. ✆ 91210 57233.
AJB- 137

బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు రిటైర్డ్ అయిన వారు VRS తీసుకొన్న వారు టీచర్స్ మరియు గృహిణులు కావలెను. అర్హత : SSC to PG. Age : 30 above. వివరాలకు సంప్రదించండి. 99660 13779
AJB-235355

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

దేవదాయధర్మదాయశాఖ
శ్రీ కాజ సుబ్బారావు మాణిక్యమ్మ ధర్మ సత్రము
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002, యన్.టి.ఆర్.జిల్లా
టెండర్-కం-బహిరంగ వేలం పాట ప్రకటన

ఈ దిగువ షెడ్యూలా దాఖలా 2 షాపులకు మూడు సంవత్సరముల కాలపరిమితికి అనగా స్వాదీనపరచిన తేదీ నుండి మూడు సంవత్సరములకు, అద్దె అమరికము చేయుటకు ది. 29.05.2025 ఉదయం గం 10.00 ని.లకు సత్రము బిల్డింగ్ నందు దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

షెడ్యూల్

వ. నెం	స్థిరాస్తి వివరములు		షాపు కొలతలు పొడవు x వెడల్పు	ప్రథమ ధరావత్తు	లైసెన్సు కాలపరిమితి
01	# 27-23-49, గోపాలరెడ్డిరోడ్, గవర్నర్‌పేట, విజయవాడ-2	షాపునెం:01	29' x 37'	రూ:25,000/-	స్వాదీన పరచిన తేదీ నుండి మూడు సంవత్సరములు
02	# 27-23-50, గోపాలరెడ్డిరోడ్, గవర్నర్‌పేట , విజయవాడ-2	షాపునెం:02	29' x 37'	రూ:25,000/-	స్వాదీన పరచిన తేదీ నుండి మూడు సంవత్సరములు

టెండరు షెడ్యులు ఫారంలు కొరకు రూ : 200/- చెల్లించిది : 12-05-2025 ఉదయం 10 గంటల నుండి 28-05-2025 మధ్యాహ్నం 5.00 గంటల వరకు కార్యాలయము నందు పొందవచ్చును. సీల్డు టెండర్స్‌ను ది. 29-05-2025 తేది ఉదయం 9 గంటలలోపు టెండరు బాక్స్‌లో వేయవలయును. ఇతర వివరములకు శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం కార్యాలయం నందు లేదా సెల్ : 7093728892 కు సంప్రదించగలరు. ఇట్లు: కార్యనిర్వహణాధికారి

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)



బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.470

కొండపల్లి మెయిన్ రోడ్డు విస్తరణ చేపడతాం: వసంత

ఇబ్రహీంపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): అఖిలపక్ష ప్రతినిధులు కోరిక మేరకు కొండపల్లి మెయిన్ రోడ్డును విస్తరణ చేయిస్తామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు. గురువారం రాత్రి అఖిలపక్ష నేతలు ఆయనకు కలిసి కొండపల్లి మెయిన్ రోడ్డును విస్తరించాలని వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం తరుపున బొర్రా కిరణ్ (కాంగ్రెస్), అక్కల రామ్మోహన్‌రావు (జనసేన), గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎనర్జీ సిబ్బందికి అన్యాయం..

తిరువూరు, మే 9(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ ద్వారా ఎంపికై గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎనర్జీ(విద్యుత్)సిబ్బందికి నూతన సర్వీసు రూల్స్ పేరుతో అన్యాయం జరుగుతుందని, గ్రామ వార్డు సచివాలయం ఎనర్జీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాష్యం శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, కమిటీలతో కాలయాపన చేయకుండా, విద్యుత్ శాఖలో ఉన్న పాతసర్వీసు రూల్స్ పాటిస్తూ సిబ్బందికి పదోన్నతలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.





విజయవాడ : జయరామ్	వన్‌టౌన్ : సాయిరామ్‌స్ర్కీన్స్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	పాయకాపురం : రవీంద్రసినిమాస్
విజయవాడ : ఊర్వశి INOX	మచిలీపట్నం : మిని రేవతి
ఎం.జి.రోడ్డు : లైలా INOX	మచిలీపట్నం : PVR వరం సెంట్రల్ మాల్
లబ్బీపేట : పివిపిసినీపోలీస్	గుడివాడ : మిని భాస్కర్
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	ఉయ్యూరు : దీపక్ మహల్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	కైకలూరు : మాగంటి థియేటర్
పటమట : LEPL INOX	కంచికచర్ల : శ్రీనివాస
అశోక్‌నగర్ : పవర్ 1 సినీపోలీస్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్‌సినిమాస్







విజయవాడ : శైలజ	మచిలీపట్నం : సిరికాంప్లెక్స్
విజయవాడ : జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : జి3 భాస్కర్
ఎంజిరోడ్ : లైలా INOX	చల్లపల్లి : సాగర్
లబ్బీపేట : పివిపి సినీపోలీస్	గుడ్లవల్లేరు : రామకృష్ణ
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	కైకలూరు : జి3 విజయలక్ష్మి
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
పటమట : LEPL INOX	లక్ష్మీపురం : అంజనా సినీమ్యాక్స్
అశోక్‌నగర్ : పవర్1సినీపోలీస్	నూజివీడు : సత్యనారాయణ
వన్‌టౌన్ : సౌమ్య	ఇబ్రహీంపట్నం : స్వర్ణసినీమ్యాక్స్
భవానీపురం : స్వాతి	కొండపల్లి : శివకృష్ణ
పాయకాపురం : తారాస్ర్కీన్స్	కంచికచర్ల : పివిఆర్ సినీప్లెక్స్
గుణదల : రామ్ సినిమాస్	నందిగామ : జి3మయూరి
పోరంకి : వెంకటకృష్ణ	జగ్గయ్యపేట : జి3 కమల
కంకిపాడు : శ్రీరామచంద్ర	మైలవరం : సంఘమిత్ర
ఉయ్యూరు : జి3 శ్రీనివాస	తిరువూరు : వెంకటేశ్వర
పామర్రు : శివరామ్	విస్సన్నపేట : శ్రీరామ్

G3 MOVIES LLP release

మూలనపడిన ఎస్‌బీఐ ఏటీఎం!

● ఇబ్బంది పడుతున్న వినియోగదారులు ● పట్టించుకోని బ్యాంకు అధికారులు

గొల్లపూడి, మే 9 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రూరల్ మండలం, రాయనపాడులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఏటీఎం గత రెండు నెలలుగా పనిచేయటం లేదు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నగదు డ్రా చేసుకోవాలంటే రాయనపాడు నుంచి గొల్లపూడి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఏటీఎం నిర్వహణలో కాంట్రాక్టు తీసుకున్న ఏజెన్సీ ఏటీఎం మరమ్మతులను పట్టించుకోలేదు. పైగా కాంట్రాక్టు నుంచి తప్పించుకున్నట్టు సమాచారం. కీలకమైన ప్రాంతంలో ఉన్న ఏటీఎం గురించి బ్యాంకు అధికారులు కూడా నిర్లక్ష్యం చేయటం శోచనీయమని వినియోగదారులు అంటున్నారు. అత్యవసర సమయంలో డబ్బులు డ్రా చేసుకునేందుకు రాయనపాడు ప్రాంతం నుంచి వ్యయప్రయాసలకు ఓర్చి గొల్లపూడి రావటం వల్ల సమయం కూడా వృధా అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉద్యోగులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు, రైల్వే ఉద్యోగులు ఉన్నారు. రాయనపాడు రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో ఉన్న ఏటీఎం కూడా పనిచేయకపోవటంతో మరింత ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా ఎస్‌బీఐ అధికారులు ఏటీఎంను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



ఇండస్ట్రియల్ హబ్‌గా జగ్గయ్యపేట

ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట రూరల్, మే 9(ఆంధ్రజ్యోతి): జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేసేందుకు ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశతో కలిసి మండలంలోని వేదాద్రిలో 700 ఎకరాలు, జయంతిపురంలో ఏపీఐఐసి 498 ఎకరాలు, ప్రభుత్వ భూములు 313 ఎకరాలను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రానికి తొలి భాగంగా ఈ ప్రాంతంలో ఐటీ హబ్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించారన్నారు. మండలంలోని ఆయా గ్రామాలను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దార్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.


క్షేత్ర స్థాయిలో భూముల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం

జగ్గయ్యపేట : రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎంచంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారనిఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. ఆయన శుక్రవారం జగ్గయ్యపేట పురపాలకసంఘ కార్యాలయంలో ప్రత్యేక అధికారి జి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర 2047 సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 2047 నాటికి దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా అన్ని రంగాల్లో నిలిపేందుకు, దశలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలను రూపొందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మునిసిపల్ కమిషనర్ రామ్మోహన్, డీఇ ఖలీం, ఎంపీడీవోలు నితిన్, రాంబాబు, శ్రీను, తహసీల్దార్ మనోహర్, సురేష్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాత్రియాతండా సర్పంచ్ భర్త సస్పెన్షన్

ఎ.కొండూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : మాత్రియా తండా గ్రామ సర్పంచ్ భూక్యా ఝాన్సీ భర్త నాగరాజును వైసీపీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు తిరువూరు వైసీపీ సమన్వయకర్త స్వామిదాసు ప్రకటించారు. నాగరాజు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున్న జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్టు స్వామిదాసు తెలిపారు.


కట్లేరు వంతెన నిర్మించాలని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న సీపీఎం నాయకులు

ప్రజాదర్బార్‌లో 92 ఫిర్యాదులు

గంపలగూడెం, మే 9 (ఆంధ్రజ్యోతి): రాజవరం గ్రామంలో రాంబాబు అనే వ్యక్తి 130 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేసి తమతో కూలి పనులు చేయించుకుని రూ.5 లక్షల కూలి డబ్బులు ఇవ్వకుండా ఉడాయించాడని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గంపలగూడెంకు చెందిన 100 మంది మహిళా కూలీలు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. కట్లేరు వంతెనకు హైలెవల్ వంతెన నిర్మించాలని సీపీఎం నాయకులు ఫిర్యాదు చేశారు. మొత్తం 92 ఫిర్యాదులు ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.రాజకుమారి, ఈవోపీఆర్డీ బాబురావు, సబిత, గురవయ్య, కొమ్ము వాసు, బిసాయిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమేరాల ఏర్పాటుకు లక్ష విరాళం

భద్రతా చర్యల్లో భాగంగా వినగడప గ్రామంలో ముఖ్యమైన కూడళ్ల వద్ద సీసీ కెమేరాల ఏర్పాటుకు మాజీ ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు రూ.లక్ష చెక్కును విరాళంగా ఎస్సై శ్రీనివాసరావుకు శుక్రవారం అందించారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): గుంటుపల్లి సీఏ కన్వెన్షన్ సమీపంలో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెత్త టిప్పర్‌ను అడ్డుకున్న కమిషనర్

ఎన్టీటీపీఎస్ కొత్తగేటు ఎదుట జర్నలిస్టు కాలనీ సమీపంలోని క్వారీలో చెత్త డంపింగ్ చేసేందుకు వచ్చిన ఓ టిప్పర్‌ను కొండపల్లి మున్సిపల్ కమిషనర్ శుక్రవారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ డ్రైవర్‌ను పిలిచి ఇక్కడెందుకు చెత్త వేస్తున్నారని ప్రశ్నించగా వేరే చోటకు వెళ్లబోయి ఇక్కడకు వచ్చామని అతను సమాధానం చెప్పాడు.

ఉపాధి కూలీలకు పనిదినాలు పెంచాలి

తిరువూరు, మే 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకం కూలీలకు రోజుకూలి రూ.600లు చెల్లించడంతో పాటుగా, పనిదినాలు 200 రోజులకు పెంచాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉపాధిహామీ పథకం పరిరక్షణలో భాగంగా వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో మండలంలోని చింతలపాడు, రోలుపడి, ఎరుకోపాడు, ముష్టికుంట్ల, మునుకుళ్ళ గ్రామాల్లో నాయకులు పర్యటించారు. ఆయా పనిప్రదేశాల్లో ఉపాధి కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 20న కార్మికులు తమ చట్టాలు, పనిభద్రత డిమాండ్‌తో తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సంఘ నాయకులు వి.నాగరాజు, పానెం ఆనందరావు, సాంబారు వెంకటేశ్వర్లు, రుక్మిణి, జమలమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గొల్లపూడి, మే 9 (ఆంధ్రజ్యోతి): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11కేవీ కమర్షియల్ కాంప్లెక్స్ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 7 నుంచి 9.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విజయవాడ ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపూడి డైమండ్స్ అపార్టుమెంట్ ప్రాంతం, టీటీడీసీ ఆఫీసు ఏరియా, హైస్కూల్ ప్రాంతం, సీఅండ్‌టీ టవర్స్, బాలాజీ టవర్స్, కమర్షియల్ కాంప్లెక్స్, మహేంద్ర నగర్, టెలికం కాలనీ, వ్యవసాయ మార్కెట్ యార్డ్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

సబ్ ట్రెజరీ కార్యాలయం తనిఖీ



జగ్గయ్యపేట : జగ్గయ్యపేట సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని జిల్లా ఖజానాధికారి ఏ.రవి శనివారం తనిఖీ చేశారు. ఉదయం నుంచి ఆయన సాయంత్రం వరకు స్ట్రాంగ్‌రూం, రికార్డులు, పెన్షన్ రికార్డులను సుదీర్ఘంగా పరిశీలించారు. ఎస్టీవో ప్రఫుల్లకుమార్‌కు పలు సూచనలు చేశారు.

భారత్ సైనికులకు మద్దతుగా శాంతి ర్యాలీ

జగ్గయ్యపేట రూరల్, మే 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో ముస్లిం, మైనార్టీల పెద్దల ఆధ్వర్యంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత సైనికులకు మద్దతుగా శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ దేశ రక్షణకు అందరు సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ తీవ్రవాదులను ఏరి వేయటానికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని తెలిపారు. యుద్ధంలో వీర మరణం పొందిన రాష్ట్రానికి చెందిన వీర జవాన్ ము రళీనాయక్ మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు తోట సూర్య శ్రీనివాస్, రాజు, నాయకులు కట్టా నరసింహారావు, ముల్లంగి రామకృష్ణా రెడ్డి, సుభానీ, నాగులు, కమలేష్, రమణ, శ్రీకాంత్, యానాల గోపి, గద్దె రాజ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

పెనుగంచిప్రోలు, మే 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు, ముచ్చింతాల గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సీడీపీవో కె.లక్ష్మిభార్గవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వత్సవాయి: బాల్య వివాహల వల్ల కలిగే అనర్థాలపై అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీవో లక్ష్మి భార్గవి, అంగన్వాడీ టీచర్స్, సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వీరులపాడు, మే 9 (ఆంధ్రజ్యోతి): జమ్మవరంలో కేశినేని ఫౌండేషన్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ ప్రారంభించారు. యువకులు ఈ పోటీల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలన్నారు.

వత్సవాయి: వత్సవాయిలో జరుగుతున్న ఐదు జిల్లాల క్రికెట్ పోటీలు అత్యంత రసవత్తరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం వత్సవాయిపై కొణిజర్ల, జమలాపురంపై లక్ష్మి గోవిందాపురం, పోలంపల్లిపై వత్సవాయి టీమ్‌లు గెలుపొందినట్లు పీఈటీ బాబురావు తెలిపారు.

లారీని ఢీకొన్న కారు

వీరులపాడు, మే 9 (ఆంధ్రజ్యోతి): జగన్నాథపురం చర్చి సెంటర్ మలుపు వద్ద శుక్రవారం లారీని అతి వేగంగా కారు ఢీ కొన్న ప్రమాదంలో త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. తిరువూరు నుంచి విజయవాడ వెళుతున్న ఓ కారు కంచికచర్ల నుంచి ఎర్రుపాలెం వెళుతున్న లారీని చర్చి మలుపు వద్ద వేగంగా ఢీకొంది. కారు వేగానికి లారీ ఫ్రంట్ టైర్ పంక్చర్ అయ్యింది. కారు పక్కనే ఉన్న కాల్వలోకి జారిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలయ్యాయి. మిగిలిన వారు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగారు.

మఠం శివాలయం నిర్మాణానికి విరాళం

జగ్గయ్యపేట, మే 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పాలేటి ఒడ్డున పునర్నిర్మిస్తున్న మఠం శివాలయానికి కిరాణా వర్తకసంఘం మాజీ అధ్యక్షుడు, చాంబర్ ఆఫ్ కామర్స్ నేత వీరవల్లి విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వెంకటగిరి రామ్మోహనరావు రూ.50,116ల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. మఠం నిర్మాణ ట్రస్టు ప్రతినిధులు యన్నాకుల శ్రీధర్, డోగుపర్తి రాము, నేముల కృష్ణ, సిమ్మసత్తి మల్లి, వేముల అశోక్ లకు అందచేశారు.

నిత్యాన్నదాన పథకానికి..

పెనుగంచిప్రోలు: శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన నిత్యాన్నదాన పథకానికి బాపట్ల జిల్లా చుండూరు మండలం ఆలపాడు గ్రామానికి చెందిన గంటా సుబ్బారావు - పద్మావతి దంపతులు రూ.10,116ల విరాళాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ మస్నెం నరసయ్యకు శుక్రవారం అందించారు. దాతలకు అమ్మవారి, స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలను అందించారు.

నెట్టెంకు జనసేన నేతల శుభాకాంక్షలు



జగ్గయ్యపేట, మే 9 (ఆంధ్రజ్యోతి): కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాంను జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను తనయుడు యువనేత, మునిసిపల్ కౌన్సిలర్ సామినేని వెంకట కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన నేతలు శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, షేక్ సత్తార్, ఖాదర్ బాబు, సర్పంచ్ మద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ రద్దుపై 20న దేశవ్యాప్త ఆందోళన

జగ్గయ్యపేట, మే 9 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ 20న దేశవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. కమల కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు, మునిసిపల్, ఆశావర్కర్లు అంతా సమ్మెలో పాల్గొనాలని కోరారు. మండల నాయకురాలు సోమోజు నాగమణి, గౌస్, సుధారాణి, వెంకటేశ్వర్లు, రవి కుమార్‌లు పాల్గొన్నారు.


షోరూం ప్రారంభోత్సవంలో టి.శ్రీనివాస్, సంస్థ ఎండీ జాన్సన్ తదితరులు

జగ్గయ్యపేటలో 'సత్యా' షోరూం ప్రారంభం



జగ్గయ్యపేట, మే 9 (ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయ రంగంలో ప్రసిద్ధి చెందిన 'సత్యా ఏజెన్సీస్' జగ్గయ్యపేటలో నూతన షోరూం ప్రారంభించింది. ఆ సంస్థకు ఇప్పటికే తమిళనాట 300 షోరూంలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇది 55వ షోరూం కావడం విశేషం. శుక్రవారం ఈ నూతన షోరూంను భవన యజమాని టి.శ్రీనివాస్ కుటుం బీకులు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జాన్సన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఏపీ విభాగ సేల్స్ హెడ్ సెంథిల్, సంస్థ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ డీజీఎం సురేష్ మాట్లాడుతూ, అన్ని గృహోపకరణాలపై 70 శాతం వరకు భారీ డిస్కౌంట్ ఇస్తున్నామని, ప్రతి కొనుగోలుపై బహుమతి అందిస్తున్నామని వివరించారు. వేసవి ఆఫర్‌లో భాగంగా ఏసీ కొనుగోళ్లపై ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు.



GOLD FINANCE

▸ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999

AJB-235076

PLOT FOR SALE

▸ విజయవాడ, పాత 5వ రూట్, పాలిటెక్నిక్ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ గల ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్రదించండి. సెల్ : 93934 75164, 93999 96959

AJB- 235112

EDUCATION

▸ Prabhas Colleges, VJA (Inter, Degree & P.G. (Arts & Sciences) & B.Ed., Courses Admissions Open for 2025-26. Ph : 76709 41483, 99634 72819.

AJB- 20

★ ఉన్నత ఉద్యోగం కావాలా? చదవండి B.Sc. అగ్రికల్చర్ - 4 సం॥, Forensic Sci : 3 సం॥, B.Sc. సైబర్ ఫోరెన్సిక్ - 3 సం॥, B.Sc. Comp. Sci. with AI & ML స్పెషలైజేషన్ - 3 సం॥. అర్హత : ఇంటర్. అడ్మిషన్లకై @ 9912178237, 8465874837

AJV_4778

REAL ESTATE

▸ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్స్ మరియు డోర్ టు డోర్ సర్వీస్ చేయుటకు అనుభవజ్ఞులైన వాళ్ళు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 98855 99966

AJB-235110

HOUSE FOR SALE

▸ పోరంకిలో 2BHK, 43 Lakhs, పెనమలూరులో 3BHK, 48 Lakhs. కంకిపాడు దగ్గర లే అవుట్ సైట్ 22000 Sq.Yard బ్యాంక్ లోన్ కలదు. సెల్: 70950 59166

AJB- 235047

TO-LET

▸ ఆటోనగర్ నందు 3rd Phaseలో కమర్షియల్ మరియు Godown నిమిత్తం కొత్తగా Construction చేయబడిన Building అద్దెకు ఇవ్వబడును. Each Floor: 16000 Sft కలిగియున్న ఈ Building నందు మూడు ఫ్లోర్లు అద్దెకు ఇవ్వబడును. అనగా మొత్తం 48000 SFT అద్దెకు ఇవ్వబడును. Car పార్కింగ్ సౌకర్యం Cellar నందు కలియున్నది. ఫ్రైట్ (Goods) Lift మరియు Passenger Lift సౌకర్యం కలదు. మహానాడు రోడ్డు మరియు HT-AYUSH HOSPITAL రోడ్డుకి అతి సమీపంలో ఉన్నది. ✆ 96526 26777, 92468 48505

AJB- 235028

WANTED

▸ అమెరికాలోని తెలుగు వారి ఇంట్లో ఒక సంవత్సరం వయస్సు గల చిన్న బాబు యొక్క బాగోగులు చూచుకొనుటకు వీసా ఉన్న మహిళ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సెల్: 98850 28080

AJB- 235048

▸ ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు సివిల్ ఇంజనీర్స్, డిప్లొమా హోల్డర్స్ మరియు సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి : సెల్: 73311 37909

AJB- 235308

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మింపబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి





ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 85777, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234